ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కోరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 30 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 269 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మహా కుంభమేళాకు.. రూ.7,500 కోట్లు



# మత్తుమందు దొరకని రాష్ట్రంగా తెలంగాణ




**9.87 పెరిగిన క్రైమ్.. రికవరీలు అద్భుతం**
**పక్కా వ్యూహంతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట**
**సొత్తును వెనక్కు తేవడంలో రాష్ట్రం టాప్**
**ఫోన్ ట్యాప్ కేసులో ఇంటర్‌పోల్ సాయం**
**'సంధ్య థియేటర్'పై విచారణ సాగుతోంది**
**వార్షిక నివేదిక విడుదలలో డీజీపీ జితేందర్**

హైదరాబాద్, డిసెంబరు 29 (అక్షరం న్యూస్) : "తెలంగాణలో డ్రగ్స్ అమ్మాలన్నా.. కొనాలన్నా భయపడేలా.. పట్టుబడితే శిక్ష తప్పదనేలా చర్యలు తీసుకుంటున్నాం. డ్రగ్స్ రహితంగా.. మత్తుమందు దొరకని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నాం" అని డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఈ ఏడాది మొత్తం 1,942 డ్రగ్స్ కేసుల్లో 4,682 మందిని అరెస్టు చేశామని, రూ.142.95 కోట్ల విలువైన మత్తుపదార్థాలను సీజ్ చేశామని గుర్తుచేశారు. ఈ కేసుల్లో నిందితులకు చెందిన రూ.55.8 కోట్ల ఆస్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆదివారం ఆయన రాష్ట్ర వార్షిక నేర నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. మావోయిస్టుల కట్టడికి, సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. "సైబర్ నేరాల్లో డబ్బు పోగొట్టుకున్న వారికి రూ.180 కోట్ల మేర తిరిగి ఇప్పించాం. ఈ ఏడాది సైబర్ నేరాలకు సంబంధించి 25,184 ఫిర్యాదులు వచ్చాయి. గత ఏడాది(17,571 ఫిర్యాదులు)తో పోలిస్తే.. సైబర్ నేరాల్లో 25.18% పెరుగుదల ఉంది. సైబర్ నేరాల్లో రికవరీకి సంబంధించి దేశంలోనే తెలంగాణ టాప్‌లో

మిగతా 2లో..



# హంపి కొత్త చరిత్ర

## రెండోసారి టైటిల్‌తో రికార్డు
## ఓపెన్ విభాగం విజేత ముర్జిన్






హైదరాబాద్, డిసెంబరు 29 (అక్షరం న్యూస్)

భారత గ్రాండ్‌మాస్టర్, తెలుగమ్మాయి కోనేరు హంపి అంతర్జాతీయ వేదికపై మరోసారి మెరిసింది. ప్రపంచ ర్యాపిడ్ చెస్ మహిళల విభాగం చాంపియన్‌గా నిలిచింది. తద్వారా ప్రపంచ చెస్‌లో ఈ టైటిల్‌ను రెండుసార్లు అందుకున్న తొలి భారత మహిళగా.. ఓవరాల్‌గా రెండో క్రీడాకారిణిగా సరికొత్త చరిత్ర సృష్టించింది.

తెలుగు తేజానికి వరల్డ్ ర్యాపిడ్ చెస్ కిరీటం

న్యూయార్క్: ఎన్నాళ్ల కెన్నాళ్లకు..కోనేరు హంపి ఓ ప్రపంచ టైటిల్‌తో సత్తా చాటింది. తాను అద్భుతంగా రాణించే ర్యాపిడ్ చెస్‌లో విశ్వవిజేతగా ఆవిర్భవించింది. ఇక ఈ టోర్నమెంట్ పురుషుల విభాగంలో రష్యా టీనేజర్ వొలొదార్ ముర్జిన్ చాంపియన్‌గా నిలిచాడు. ఏడాదిగా ఎన్నో టోర్నమెంట్లలో పేలవ ప్రదర్శనతో నిరాశ పరుస్తున్న 37 ఏళ్ల హంపి ఎట్టకేలకు ట్రోఫీతో ఆనంద డోలికల్లో మునిగింది. వరల్డ్ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిపలో టైటిలే లక్ష్యంగా బరిలో దిగిన ఆమె అనుకున్నది సాధించింది.

మిగతా 2లో..

# టాలీవుడ్‌పై 'అక్కినేని' చెరగని ముద్ర

**తెలుగు సినిమాను కొత్త శిఖరాలకు తీసుకెళ్లారు**
**రాజ్‌కపూర్, మొహమ్మద్ రఫీ, తపన్ సిన్హా**
**జీవితాలు యావత్ సినీ పరిశ్రమకు స్ఫూర్తి**
**'మన్ కీ బాత్'లో ప్రధాని నరేంద్ర మోదీ**

మిగతా 2లో..

హైదరాబాద్, డిసెంబరు 29 (అక్షరం న్యూస్) : ప్రముఖ సినీనటుడు అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినిమాను కొత్త శిఖరాలకు తీసుకెళ్లారని ప్రధాని మోదీ కొనియాడారు. తన కళా వారసత్వంతో టాలీవుడ్‌పై చెరగని ముద్ర వేశారని తెలిపారు. ఆయన సినిమాల్లో భారతీయ సంప్రదాయాలు, విలువలు



# దక్షిణ కొరియాలో ఘోర విమాన ప్రమాదం

**179 మంది దుర్మరణం**
**ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు సిబ్బంది**
**ల్యాండింగ్ సమయంలో పనిచేయని గేర్**
**దూసుకెళ్లి ఫెన్సింగ్ గోడను ఢీకొన్న విమానం**
**మంటల్లో ప్రయాణికులు సజీవదహనం**
**దక్షిణ కొరియా చరిత్రలోనే ఘోర ప్రమాదం**

సియోల్: దక్షిణ కొరియాలో ఆదివారం ఘోర విమాన ప్రమాదం సంభవించింది. 179 మంది ప్రయాణికులు సజీవంగా దహనమయ్యారు. ల్యాండింగ్ అవుతున్న సమయంలో గేర్ పనిచేయకపోవడంతో విమానం వేగంగా రన్‌వేపై



మిగతా 2లో..

## క్యాబేజీ తిని 14 ఏళ్ల అమ్మాయి మృతి

రాజస్థాన్ శ్రీ గంగానగర్ జిల్లాలో వెలుగు చూసిన ఘటన
చలికాలంలో ఈ 5 కూరగాయలు విషం!

2లో..



# బీసీ రిజర్వేషన్లు పెంచకపోతే యుద్ధమే

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య

హైదరాబాద్, డిసెంబరు 29 (అక్షరం న్యూస్) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంబర్లలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతంకు పెంచకపోతే యుద్ధమే జరుగుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య



# తెలంగాణ పోలీస్ కొత్త లోగో

TELANGANA POLICE
Duty Honour Compassion

# మత్తుమందు దొరకని రాష్ట్రంగా తెలంగాణ

ఉంది” అని వ్యాఖ్యానించారు. మొత్తమ్మీద ఈ ఏడాది నేరాల్లో 9.87% పెరుగుదల ఉందన్నారు. “గత ఏడాది మొత్తం 2,13,121 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది వాటి సంఖ్య 2,34,158గా ఉంది. వీటిల్లో 1,55,639 కేసులను నవంబరు నెలాఖరులోగా పరిష్కరించాం. ప్రాసిక్యూషన్, పోలీసు శాఖ కలిసి పనిచేయడం వల్ల చాలా కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేయడం సాధ్యమైంది. వీటిల్లో మూడు మరణ శిక్షలు, 215 జీవిత ఖైదు శిక్షలున్నాయి. శిక్షలు పడ్డ వారిలో 35 మంది రౌడీషీటర్లున్నారు” అని వివరించారు.

మహిళలపై నేరాలు

మహిళలపై నేరాలు స్వల్పంగా పెరిగాయని డీజీపీ చెప్పారు. గత ఏడాది 19,013 కేసులు నమోదవ్వగా.. ఈ ఏడాది వాటి సంఖ్య 19,922కు పెరిగిందన్నారు. రాష్ట్రంలో మిస్సింగ్ కేసుల్లో 1% మేర తగ్గుదల నమోదైందని వివరించారు. “రాష్ట్రంలో పనిచేస్తున్న 27 భరోసా కేంద్రాలు గృహహింస, వరకట్న వేధింపులు, అత్యాచారం కేసుల్లో బాధితులకు అండగా ఉంటున్నాయి. ఈ ఏడాది షీటీమ్స్‌కు 10,862 ఫిర్యాదులు రాగా.. వాటిపై 830 కేసులు నమోదు చేశాం. మిగతా వాటిల్లో 3,329 పెటీ కేసులు. ఇతర కేసులను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించాం. భరోసా కేంద్రాలకు 2,964 ఫిర్యాదులు వచ్చాయి. వీటిల్లో 1,974 పోక్సో కేసులు కాగా.. 574 అత్యాచారాలు, 436 ఇతర వేధింపులకు సంబంధించిన కేసులున్నాయి” అని వెల్లడించారు. రేప్, పోక్సో కేసులకు సంబం?ధించి బాధితులకు ప్రభుత్వం రూ.5.42కోట్ల మేర నష్టపరిహారం ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు.

రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని జితేందర్ తెలిపారు. “గత ఏడాది 23,491 రోడ్డు ప్రమాద కేసులు నమోదవ్వగా.. ఈ వాటి సంఖ్య 20,702కు తగ్గాయి. రోడ్డు ప్రమాదాల్లో మరణాలు కూడా 1.49% మేర తగ్గాయి. గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 6,640మంది మరణించగా, ఈ ఏడాది 6,541మంది మరణాలు నమోదయ్యాయి. అత్యంత ఘోరమైన ప్రమాదాలు 2,336 నుంచి 1,018కి తగ్గాయి” అని వివరించారు. రోడ్డు ప్రమాదాల బ్లాక్‌స్పాట్లను ఎప్పటికప్పుడు గుర్తించి, ఇంజనీరింగ్ నిపుణులతో చర్చించి, తగు చర్యలు తీసుకోవడం ప్రమాదాల్లో తగ్గుదల సాధ్యమైందన్నారు.

# దక్షిణ కొరియాలో ఘోర విమాన ప్రమాదం

దూసుకువెళ్లి ఫెన్సింగ్ గోడను ఢీకొంది. వెంటనే విమానంలో మంటలు చెలరేగి అందులోని ఇద్దరు సిబ్బంది మినహా మొత్తం 179 మంది సజీవదహనం చెందారు. దక్షిణ కొరియా విమానయాన చరిత్రలోనే ఇది అత్యంత ఘోర ప్రమాదంగా భావిస్తున్నారు.
దక్షిణ కొరియా రాజధాని సియోల్‌కు సుమారు 290 కిలోమీటర్ల దూరంలోని మువాన్ పట్టణంలో ఈ ఘోరం జరిగింది. జేజు ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 737-800 విమానం బ్యాంకాక్ నుంచి తిరిగివస్తుండగా ఆదివారం ఉదయం 9.03 గంటలకు ప్రమాదానికి లోనైంది. ఈ ఘటనలో 83 మంది మహిళలు, 82 మంది పురుషులు, మరో 11 మంది గుర్తు తెలియని వ్యక్తులు మొత్తం 179 మంది వరకు మరణించారని అధికారులు వెల్లడించారు. మంటల్లో చిక్కుకున్న విమానం నుంచి ఇద్దరు ఎయిర్‌లైన్స్ సిబ్బందిని కాపాడినట్లు ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. వారిద్దరూ స్పృహలోనే ఉన్నారని, వారి ప్రాణాలకు ప్రమాదమేదీ లేదని అధికారులు చెప్పారు.

ల్యాండింగ్ గేర్ పనిచేయకపోవడం వల్లే..
దక్షిణ కొరియా టెలివిజన్ చానెళ్లు విడుదల చేసిన వీడియోలో జేజు ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం రన్‌వేపైన వేగంగా దూసుకెళుతున్న దృశ్యం కనిపించింది. ఫ్రంట్ ల్యాండింగ్ గేర్ తెరుచుకోకపోవడం కూడా ఆ వీడియోలో కనిపించింది. రన్‌వేను దాటుకుని ముందుకు దూసుకెళ్లిన విమానం ప్రహరీ గోడను ఢీకొనడం, వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగడం ఆ వీడియోలో కనిపించింది. విమానం పూర్తిగా దగ్ధమైందని, కేవలం వెనుకభాగం శకలాలు మాత్రమే మిగిలాయని మువాన్ అగ్నిమాపక కేంద్రం చీఫ్ లీ జియాంగ్ హియాన్ తెలిపారు. విమాన ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుగుతోందని, విమానాన్ని పక్షి ఢీకొని ఉండవచ్చా అన్న కోణాన్ని కూడా పరిశీలిస్తున్నామని ఆయన చెప్పారు.

విమానం ల్యాండింగ్ కావడానికి ముందు పక్షులు ఢీకొనే అవకాశం ఉన్నట్టు ఎయిర్‌పోర్టు కంట్రోల్ టవర్ జేజూ విమాన పైలట్లకు హెచ్చరిక జారీచేసిందని రవాణా శాఖ అధికారులు తెలిపారు. విమానాన్ని వేరే ప్రదేశంలో ల్యాండింగ్ చేయాలంటూ కంట్రోల్ టవర్ విమానం పైలట్లకు సూచనలు జారీ చేసినట్టు వారు చెప్పారు. రన్‌వేపైన విమానం అదుపుతప్పి వేగంగా ముందుకు దూసుకెళ్లడానికి కొన్ని క్షణాల ముందు విమానం పైలట్ ప్రమాదంలో చిక్కుకున్నట్టు సందేశాలు పంపించారని అధికారులు తెలిపారు. విమానం డాటాను, బ్లాక్ బాక్స్‌కు చెందిన కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌ను ఎయిర్‌పోర్టు సిబ్బంది స్వాధీనం చేసుకున్నారని రవాణా శాఖ అధికారి జూ జాంగ్-వాన్ తెలిపారు. వీటిని ప్రభుత్వ నిపుణులు దర్యాప్తు చేసి ప్రమాదం వెనుక కారణాలను కనుగొంటారని ఆయన చెప్పారు. జనవరి 1 వరకు మువాన్ విమానాశ్రయాన్ని మూసివేస్తున్నట్టు తెలిపారు.

జేజు ఎయిర్‌లైన్స్ క్షమాపణలు
విమాన ప్రమాదంపై జేజూ ఎయిర్ అధ్యక్షుడు కిమ్ ఇ-బే మృతుల కుటుంబాలకు క్షమాపణలు తెలిపారు. ప్రమాదానంతరం పరిణామాలను చక్కదిద్దడానికి శాయశక్తులా కృషి చేస్తున్నామని తెలిపారు. మృతుల కుటుంబాలకు తాను క్షమాపణలు చెబుతున్నానని, ఈ ఘటనకు పూర్తి బాధ్యత తనదేనని తన సహ ఉద్యోగులతో కలసి విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ప్రమాదానికి గురైన విమానానికి రెగ్యులర్ చెకప్‌లు జరిగినపుడు మెకానికల్ సమస్యలు ఉన్నట్టు ఎన్నడూ గుర్తించలేదని తెలిపారు. అయితే ప్రభుత్వ దర్యాప్తులో వెల్లడయ్యే ఫలితాల కోసం తాము కూడా ఎదురుచూస్తున్నామని ఆయన తెలిపారు.

# క్యాబేజీ తిని 14 ఏళ్ల అమ్మాయి మృతి

సాయంత్రం అవగానే ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల దగ్గర వాలిపోవడం చాలామందికి అలవాటు. గోబీ మంచూరియా, న్యూడిల్స్, ఫ్రైడ్ రైస్ అంటూ లొట్టలేసుకుంటూ తినేస్తారు. రెస్టారెంట్ల నుంచి వీధుల్లో తయారుచేసే వారి వరకూ ఎవరైనా ఈ ఐటమ్స్‌లో పచ్చి క్యాబేజీ తురుమును తప్పకుండా వాడుతుంటారు. సాధారణంగా ఆకుకూర జాతికి చెందిన క్యాబేజీ ఆరోగ్యానికి మంచిదే అయినా చలికాలంలో మాత్రం కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే, ఈ కాలంలో వాతావరణంలో తేమ అధికంగా ఉండటం వల్ల నిల్వ ఉంచిన క్యాబేజీ, క్యాలీఫ్లవర్ వంటి కూరగాయాల్లో పురుగులు ఎక్కువగా చేరుతుంటాయి. దానికి తోడు పురుగుల మందులతో పండించిన కూరగాయలను కావడంతో.. వాటిని చలికాలంలో తీసుకుంటే ప్రాణాలకే ప్రమాదం కలగవచ్చు. అందుకు రాజస్థాన్‌లో క్యాబేజీ తిని ప్రాణాలు పోగొట్టుకున్న 14 ఏళ్ల అమ్మాయి ఉదంతమే నిదర్శనం.

నిజానికి ఆకుకూరలను ఆరోగ్యానికి అమృతంలా భావిస్తారు. కానీ క్రిమికీటకాల నుంచి కాపాడేందుకు పిచికారీ చేసే క్రిమిసంహారక మందులు వాటిని ప్రాణాలు తీసే విషంలా మారుతున్నాయి. తాజాగా రాజస్థాన్ శ్రీ గంగానగర్ జిల్లాలో వెలుగు చూసిన 14 ఏళ్ల బాలిక మృతి చెందిన ఘటనే నిదర్శనం. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఆ అమ్మాయి వాళ్ల పొలంలో పండించిన క్యాబేజీ ఆకులను తుంచుకుని తింది. అంతకుముందే వాటిపై పురుగుల పిచికారీ చేయడంతో విషపూరితమైన క్యాబేజీ ఆకులను తిన్నాక ఆరోగ్య పరిస్థితి క్షీణించి ఆస్పత్రిలో చేరింది. డిసెంబరు 18వ తేదీ నుంచి చికిత్స పొందుతూ డిసెంబర్ 24న ప్రాణాలు కోల్పోయింది.

పచ్చికూరగాయాలు తింటే ఆరోగ్యానికి మంచిదని సెలబ్రిటీలు తరచూ చెప్తుంటారు. అదే ఫాలో కావాలని కోరుకునే సామాన్యులకు పురుగుల మందులు వాడకుండా పండించిన కూరగాయలు మార్కెట్లో లభించడం అరుదు. ఇదొక్కటే కాక ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలోనూ మనం కోరుకున్నా విషపదార్థాలు కడుపులోకి వెళు న్నాయనే అవగాహన అందరికీ ఉండదు. మరి, ఇలా అయితే ఈ పురుగుల మందుల నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడమెలా అని ఆలోచిస్తున్నారా. రాజస్థాన్ ఘటన తర్వాత పచ్చి కూరగాయల వినియోగంపై సోషల్ మీడియాలో ఇదే చర్చనీయాంశంగా మారింది.

పురుగుమందుల దుష్ప్రభావాలు:
ఆహారం ద్వారా కొద్ది కొద్దిగా పురుగుల మందులు కడుపులోకి చేరినపుడు వికారం, వాంతులు, కడుపు నొప్పి, అతిసారం వంటి జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. అలర్జీలు, దద్దుర్లు ఏర్పడి చర్మంపై దురద, కంటికి చికాకును కలిగిస్తాయి. అంతే కాదు. పురుగులమందుల అవశేషాలు తరచూ శరీరంలోకి చేరుతుంటే ల్యుకేమియా, లింఫోమా సహా అనేక క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఎక్కువ.
అత్యధిక పురుగుమందులు కలిగిన కూరగాయలు ఇవే:

పురుగులమందుల అవశేషాలతో కలుషితమైన పండ్లు, కూరగాయలపై ఎన్విరాన్‌మెంటల్ వర్కింగ్ గ్రూప్ (%జఔ+%)”డర్టీ డజన్” పేరిట ఓ నివేదికను విడుదల చేసింది. ఇందులో ఈ కింది కూరగాయల సాగుకే ఎక్కువగా పురుగుల మందులు వాడుతున్నట్లు తేల్చింది.
పాలకూర
పాలకూరపై పిచికారీ చేసే పురుగుమందులలో ఆర్గానోఫాస్ఫేట్లు ఉంటాయి. ఇలా పండించిన పాలకూరను తినటం వల్ల కాలక్రమేణా నరాల సంబంధిత సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.
కాలేజి
ఆకుపచ్చని రంగులో కాలీఫ్లవర్ రకానికి చెందిన కాలేలో అధిక పురుగుమందుల అవశేషాలు ఉండే అవకాశం ఉంది. ఈ రసాయనాలు దీర్ఘకాలంగా ఆహారం ద్వారా శరీరంలోకి వెళుతుంటే జీర్ణసమస్యలు తలెత్తి ఆరోగ్యంపై దీర్ఘకాలిక దుష్ప్రభావాలు పడతాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

టమాటజి

టమాటా పంటకు తెగుళ్లు, వ్యాధులు సోకే అవకాశం అధికం. అందుకే క్రిమిసంహారక మందులు ఎక్కువగా చల్లుతుంటారు రైతులు. ఇలాంటి టమాటాలు క్యాన్సర్ కారకాలకు నిలయంగా మారి మన ఆరోగ్యాన్ని గుల్ల చేస్తాయి.

సెలెరీజి

చూపుకు కొత్తిమీరలాగే కనిపించే సెలెరీలోనూ పురుగుమందుల అవశేషాలు ఎక్కువ. వీటిని తింటే హార్మోన్ల అసమతుల్యత సహా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి.

కొల్లార్డ్ గ్రీన్స్

పాలకూర, బచ్చలికూర సాగుకు వాడే పురుగుమందులనే కొల్లార్డ్ గ్రీన్స్ పంటలో కూడా ఉపయోగిస్తారు. ఇతర ఆకు కూరల మాదిరిగానే కాలర్డ్ గ్రీన్స్ తినటం ఆరోగ్యానికి హానికరం.

పురుగులమందులతో పండించినా.. ఇలా తింటే ఏం కాదు..

పురుగుమందులను పండించిన కూరగాయలు తప్ప ఆర్గానిక్ కూరగాయలు సామాన్యులకు అందుబాటులో ఉండవు. కాబట్టి, కూరగాయలపై ఉండే క్రిమిసంహారకాల దుష్ప్రభావం మీ ఆరోగ్యంపై పడకుండా ఉండేందుకు ఇలా చేయండి. కూరగాయలు నీటితో బాగా కడిగి 15 నిమిషాల పాటు ఉప్పు నీటిలో నానబెట్టండి. ఇలా చేస్తే పురుగుల మందుల అవశేషాలు తొలగిపోతాయి. అలాగే బాగా ఉడికించి తినటమూ చాలా ముఖ్యం.

# టాలీవుడ్‌పై ‘అక్కినేని’ చెరగని ముద్ర

ఉట్టిపడేవని పేర్కొన్నారు. ఆదివారం ‘మన్ కీ బాత్’ 117వ ఏపిసోడ్‌లో భాగంగా ఆయన పలు అంశాలపై ప్రసంగించారు. అక్కినేనితో పాటు రాజ్‌కపూర్, మొహమ్మద్ రఫీ, తపన్ సిన్హా భారతీయ సినిమాకు ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చారని ప్రశంసించారు. వీరి జీవితాలు యావత్ సినీ పరిశ్రమకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్యానించారు. వీరి సినిమాలు సామాజిక స్పృహ, జాతీయ ఐక్యత సందేశాన్ని కలిగి ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ దేశాలు భారతీయ చలనచిత్ర రంగంవైపు చూస్తున్నాయని అన్నారు. వచ్చే ఏడాది తొలిసారిగా వరల్డ్ ఆడియో, విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (డబ్ల్యూఏవీఈఎస)ను మన దేశంలో నిర్వహించనున్నట్లు ప్రధాని తెలిపారు. ప్రపంచ కంటెంట్ సృష్టి కేంద్రంగా భారత్‌ను తీర్చిదిద్దే దిశగా ఈ సదస్సు ఒక ముఖ్యమైన అడుగుగా మోదీ అభివర్ణించారు.

ఐక్యతా సందేశం.. మహాకుంభ మేళా

ఉత్తరప్రదేశ్‌లో జనవరి 13 నుంచి జరగనున్న మహాకుంభ మేళా ఐక్యతా సందేశాన్ని ఇస్తుందని మోదీ అన్నారు. విభిన్న ప్రాంతాలకు చెందిన ప్రజలు హాజరయ్యే ఈ కార్యక్రమం భిన్నత్వంలో ఏకత్వానికి చక్కటి నిదర్శనమన్నారు. ఈసారి డిజిటల్ మహాకుంభ్‌ను దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులు వీక్షిస్తారని, కుంభమేళాలో తొలిసారి ఏఐ చాట్‌బాట్ సేవలు వినియోగించనున్నట్లు తెలిపారు. చాట్ బాట్‌లో కుంభ్‌కు సంబంధించి అన్ని రకాల సమాచారం 11 భారతీయ భాషల్లో అందుబాటులో ఉంటుందన్నారు. ప్రభుత్వం ఆమోదించిన టూర్ ప్యాకేజీలు, వసతి, హోమ్‌స్టే గురించి భక్తులకు వారి మొబైల్ ఫోన్లకు సమాచారం అందించనున్నట్లు మోదీ వివరించారు. కాగా, 2015-23 మధ్య కాలంలో దేశంలో మలేరియా కేసులు, మరణాల సంఖ్య 80% తగ్గిందని డబ్ల్యూహెచ్‌వో నివేదిక పేర్కొందని, ప్రధాని అన్నారు. భారత్‌లో కేన్సర్ చికిత్సను సకాలంలో ప్రారంభించే అవకాశాలు పెరిగాయని లాన్సెట్ మెడికల్ జర్నల్‌లో అధ్యయనం ప్రచురితమైందని గుర్తుచేస్తూ, ఇది దేశ ఆరోగ్య రంగంలో మరో ఘనతగా పేర్కొన్నారు. 90% మంది కేన్సర్ రోగులకు సకాలంలో చికిత్స అందించడంలో ఆయుష్మాన్ భారత్ పథకం కీలక పాత్ర పోషించిందని ప్రధాని తెలిపారు.

# తెలంగాణ పోలీస్ కొత్త లోగో

**హైదరాబాద్, డిసెంబరు 29 (అక్షరం న్యూస్)**
తెలంగాణ పోలీస్ లోగో మారింది. పదేండ్లపాటు ‘తెలంగాణ స్టేట్ పోలీస్’ అని ఉండగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ‘స్టేట్’ అనే పదాన్ని తొలగించి ‘తెలంగాణ పోలీస్’గా మార్చారు. గత నెలలో హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి చేసిన ఉత్తర్వుల మేరకు.. లోగోతోపాటు బ్యాడ్జీలు, క్యాపులు, బెల్టులను మార్చారు. అందుకు సంబంధించిన బడ్జెట్‌ను హోంశాఖకు పంప గా.. అందరికీ కొత్త లోగోలు పంపిణీ చేసినట్టు తెలిసింది. లోగో మార్పుపై తెలంగాణ పోలీస్ ట్విటర్ హ్యాండిల్‌లో పోస్టు చేశారు.

# బీసీ రిజర్వేషన్లు పెంచకపోతే యుద్ధమే

డిమాండ్ చేశారు. ఈరోజు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నీల వెంకటేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 30 బీసీ సంఘాలు, బీసీ ఉద్యోగ సంఘాలు, 39 కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు పాల్గొన్నాయి. ప్రభుత్వం వచ్చే ఫిబ్రవరి నెలాఖరుకు స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు కులగణన చేయాలని నిర్ణయం తీసుకుంది. కులగణన చేసిన తర్వాత దాని ఆధారంగా రిజర్వేషన్లు పెంచాలి. కులగణన చేసిన తరువాత రిజర్వేషన్లు పెంచితే న్యాయపరమైన చట్ట పరమైన అవరోదలు యుండవన్నారు.
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంబర్లలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50శాతం సీలింగ్ అని చెప్పి పెంచకుండా తప్పించుకోవడానికి వీలులేదు. ఇప్పటికే అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టి 50 శాతం సీలింగ్ పై పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేసింది. అగ్ర కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి మూడు రోజులలో లోక్ సభ, రాజ్యసభలో రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి సంతకం చేశారు. కాని 50 శాతం జనాభా గల బీద కులాలకు రాజ్యాంగ సవరణ చేయరా! మన దేశంలో ఇదేమి న్యాయమని ప్రశ్నించారు.
అసెంబ్లీలో చట్టం చేసి 42 శాతం పెట్టవచ్చని ఆర్. కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. అవసరమైతే అన్ని పార్టీలు సహకరించడానికి సిద్ధంగా ఉన్నా యున్నవి. పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామస్థాయి నుంచి ఉద్యమిస్తామని తెలిపారు.

ఈ సభలో డా.అరుణ్ కుమార్, నీల వెంకటేష్, గొరిగే మల్లేశ్, గుజ్జ సత్యం, జిల్లాపల్లి అంజి, వేముల రామకృష్ణ, పృధ్వీ గౌడ్, సతీశ్, అనంతయ్య, జయంతి, రమాదేవి, రాజేందర్, రఘుపతి, మోడి రామ్ దేవ్, ఉదయ్ నేత, మనిజ్, పరుషారామ్, నిఖిల్, వీరన్న, కీర్తి లతా, ఆరాజ్ కుమార్, అశోక్, దుడుగు లక్ష్మి నారాయణ, కరుణా, అరుణ జ్యోతి, లక్ష్మి, శ్యామ్ , టి. మురలీధర్ స్వామి, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళాకు.. రూ.7,500 కోట్లు

న్యూఢిల్లీ డిసెంబరు 29: పన్నెండేళ్లకోసారి జరిగే మహా కుంభమేళాకు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. 45 రోజులపాటు ఉత్సవంలా సాగే ఈ కార్యక్రమం వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరగనుంది. దీనికోసం ప్రపంచవ్యాప్తంగా 40 కోట్ల మందికిపైగా వస్తారని ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం అంచనా వేస్తోంది. దీన్ని ఘనంగా నిర్వహించేందుకు భారీ ప్రణాళికతో సిద్ధమవుతోంది. భద్రత విషయంలో రాజీ పడకుండా 50 వేల మంది సిబ్బందిని మోహరించనుంది. నిరంతర నిఘా కోసం తొలిసారిగా నీటిలోపల 100 మీటర్ల లోతులోని వస్తువులను సైతం గుర్తించే సామర్థ్యం కలిగిన అండర్ వాటర్ (జలాంతర) డ్రోన్లను ఉపయోగించనున్నారు. కుంభమేళా కోసం కృత్రిమ మేధ (ఏఐ)తో కూడిన 2,700 సీసీ కెమెరాలతో 24 గంటలూ రియల్‌టైమ్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరిగినా వెంటనే స్పందించేలా అత్యాధునిక మల్టీ డిజాస్టర్ రెస్పాన్స్ వాహనాలను అందుబాటులో ఉంచనున్నారు. మరోవైపు, ‘నేత్ర కుంభ్’ శిబిరం ద్వారా 5 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 3 లక్షల మందికి కళ్లద్దాలు పంపిణీ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మహా కుంభమేళాకు విచ్చేసే భక్తులకు ప్రత్యేక అనుభూతిని అందించేందుకు యూపీ ప్రభుత్వం 2వేలకు పైగా డ్రోన్లతో భారీ డ్రోన్ షోను కూడా ఏర్పాటు చేస్తోంది. మరోవైపు, కుంభమేళా యాత్రికుల కోసం మరో 12 ప్రత్యేక రైళ్లను నడిపేందుకు దక్షిణ మధ్య రైల్వే ఏర్పాట్లు చేసింది. 2025 జనవరి 18, ఫిబ్రవరి 8, 15, 22 తేదీల్లో తిరుపతి- బనారస్ (07107), ఫిబ్రవరి 20, 10, 17, 24 తేదీల్లో బనారస్- విజయవాడ (07108) రైళ్లను నడుపనున్నారు. ’

# సమ సమాజ నిర్మాణమే సిపిఐ లక్ష్యం




జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 29: దేశంలో కమ్యూనిస్టులే నిజమైన దేశ భక్తులని సిపిఐ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి అది సాయన్న అన్నారు.భారత కమ్యూనిస్టు( సిపిఐ )పార్టీ శతాబ్ధి ఉత్సవాల సందర్భంగా ఆదివారం మండలకేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు,పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో జెండా పండుగ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న ముఖ్య అతిధిగా పాల్గొని సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న మాట్లాడుతూ దేశంలో మతాలు,కులాల మద్య కొంతమంది విబేధాలు సృష్టిస్తూ అమాయక ప్రజల ఉసురుబో సుకునే మతోన్మాదులు దేశ ద్రోహులని అయన అన్నారు. సమ సమాజ నిర్మాణమే సిపిఐ పార్టీ లక్ష్యం అన్నారు.భారత దేశంలో అంతరాలు లేని సమాజం కోసం కమ్యూనిస్టులు పోరాటం కొనసాగిస్తున్నారని అన్నారు. సిపిఐ పార్టీ ఆవిర్భావం నుండి పేద ప్రజల భూమి కోసం భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం,సాయుధ రైతాంగ పోరాటాన్ని నిర్వహించి వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత సిపిఐ పార్టీకే దక్కిందన్నారు.అంతేకాకుండా భారతదేశానికి స్వాతంత్రమే ధ్యేయంగా స్వాతంత్ర పోరాటంలో పాల్గొని దేశ స్వాతంత్ర కోసం పనిచేసిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు.కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు నాగరాజు, బిర్రు నాగేష్, నరసయ్య,యాదయ్య,శంకర్, తోటకూరి ఐలయ్య,గిరి,మహేష్ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం..

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 29 (అక్షరంన్యూస్)**



నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ మరియు లయన్ కంటి ఆసుపత్రివైరా వారి ఆధ్వర్యంలోఈరోజు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం స్థానిక గౌతమి స్కూల్లో నిర్వహించారు. భక్త రామదాస్ సర్వీస్ సొసైటీ చైర్మన్ పొన్నగాని శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారుదీనికి సుమారు 250 మందికంటి సమస్యతో బాధపడేవారు హాజరైనారు వీరిలో.60 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారువారిని వైరాలోనిలయన్ కంటి ఆసుపత్రి లో ఆపరేషన్లు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తెల్ల గొర్ల లింగస్వామి కోశాధికారి దండా రవీంద్రబాబు క్యాంపు చైర్మన్ గెలా జగన్మోహన్రావు వైస్ చైర్మన్ వెల్లంపల్లి శ్రీనివాసరావు డాక్టరలు శ్యాం బాబు రవిచంద్ర వరలక్ష్మిమాజీ చైర్మన్లు నెల్లూరు వీరబాబు కనపర్తి కోటేశ్వరరావు యలమద్ది లెనిన కొర్ల కుంట నాగేశ్వరరావు ఈసీ సభ్యులు గెల వెంకటరమణ గుప్తా వాసం లక్ష్మయ్య భవనాసి దుర్గారావు చావా గణపతి ఏటుకూరి వెంకట రామారావు చెట్ల భాస్కర్ రెడ్డి గరిన వెంకటేశ్వర్లు ఎర్రసైదయ్య గంజికుంట్ల ఎంకన్న రేలా నరసింహారెడ్డి కంచర్ల దేవి ప్రసాద్ దేవరాదెట్టి లక్ష్మణరావు మందడి వెంకటేశ్వర్లు షేక్ కాసింభక్త రామదాస్ సర్వీస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.


# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 29(అక్షరం న్యూస్):



రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. జనగాం జిల్లా చిల్పూర్ మండలం వెంకటాద్రి పేట గ్రామానికి చెందిన కందుల మధు ఆదివారం రాత్రి బైక్ పై స్వగ్రామానికి వెళ్తున్నాడు. మండలంలోని రాంనగర్ ప్రాంతానికి వచ్చేసరికి ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతని తలకు, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది విద్యాసాగర్, రాజు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రున్ని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు.

# గాయత్రి విద్యాసంస్థల క్యాలెండర్ ఆవిష్కరణ



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 29 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రీ విద్యాసంస్థలకు చెందిన నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణారావు చేతుల మీదుగా ఆదివారం రోజున ఆవిష్కరించడం జరిగింది ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి ఎదుగుదలకు కాలసూచిక అవసరమని ఈ నూతన సంవత్సరం జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గాయత్రీ విద్యా సంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు

# హంపి కొత్త చరిత్ర

ఆదివారం జరిగిన 11వ, ఆఖరి రౌండ్‌లో ఇండోనేసియాకు చెందిన సుకందర్‌ను హంపి చిత్తు చేసింది. తద్వారా మొత్తం 8.5 పాయింట్లతో తెలుగుతేజం టైటిల్ దక్కించుకుంది. అంతేకాదు..ఈ టైటిల్‌ను రెండోసారి అందుకోవడం ద్వారా చరిత్ర సృష్టించింది. 2019లో జార్జియాలో జరిగిన టోర్నీలో హంపి తొలిసారి ర్యాపిడ్ టైటిల్ సొంతం చేసుకుంది. భారత్‌కు చెందిన నెం.1 హంపి..చైనా గ్రాండ్‌మాస్టర్ జు వెన్‌జున్ తర్వాత ఈ ర్యాపిడ్ చాంపియన్‌షిపను ఒకటికంటే ఎక్కువసార్లు కైవసం చేసుకొని రికార్డు సృష్టించింది. కాగా హంపి గతేడాది రజతం అందుకుంది. ఈ విజయంతో హంపికి రూ. 51.2 లక్షల ప్రైజ్‌మనీ లభించింది. ఇక ఇదే టోర్నీలోని బ్లిట్జ్ చాంపియన్‌షిప్ ఓపెన్, మహిళల విభాగం పోటీలు భారత కాలమానం ప్రకారం సోమవారం అర్ధరాత్రి మొదలవుతాయి.

ఈసారి తొలి రౌండ్ పరాజయంతో టోర్నీని ఆరంభించిన హంపి ఆపై పుంజుకొని తదుపరి రెండు గేమ్‌ల్లో విజయం సాధించింది. నాలుగో రౌండ్‌ను డ్రా చేసుకున్న ఆమె..ఆ తర్వాత వరుసగా నాలుగు రౌండ్‌లలో జయకేతనం ఎగుర వేయడం విశేషం. జు వెన్‌జున్ (8) రజతం, కాటరినా లగ్నో (రష్యా, 8) కాంస్య పతకం సాధించారు. టైటిల్ రేసులో నిలిచిన మరో తెలుగు గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక చివరి రౌండ్‌ను డ్రా చేసుకుంది. దాంతో ఎనిమిది పాయింట్లతో ఆమె ఐదో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇతర భారత క్రీడాకారిణులు దివ్య దేశ్‌ముఖ్ (7 పాయింట్లు) 21వ స్థానం, వైశాలీ (5.5) 52వ, వంతిక అగర్వాల్ (5) 67వ స్థానంలో నిలిచారు.

రష్యా కుర్రాడికి ‘ఓపెన్’ టైటిల్: ర్యాపిడ్ ఓపెన్ విభాగంలో రష్యాకు చెందిన వొలొదార్ ముర్జిన్ టైటిల్ దక్కించుకున్నాడు. 13 రౌండ్ల ద్వారా ముర్జిన్ 10 పాయింట్లు సాధించాడు. రష్యాకే చెందిన గ్రిష్‌చుక్ (9) రజతం, నెపోమ్నియాచి (9.5) కాంస్య పతకాలు నెగ్గారు. 18 ఏళ్ల ముర్జిన్ పిన్నవయస్సులో వరల్డ్ ర్యాపిడ్ టైటిల్ అందుకున్న రెండో ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. ఉజ్బెకిస్థాన్ గ్రాండ్‌మాస్టర్ అబ్దుసతొరోవ్ 17 ఏళ్ల వయస్సులో ర్యాపిడ్ టైటిల్ సాధించి తొలిస్థానంలో ఉన్నాడు.ప్చ..అర్జున్: టైటిల్ రేసులో నిలిచిన అర్జున్ ఇరిగేసి ఐదో స్థానంతో నిరాశ పరిచాడు.

# నూతన అధ్యాపకుల క్రమబద్ధీకరణపై హైకోర్టు ఇచ్చిన...

## తీర్పును మిస్ ఇంటర్ప్రిటేషన్ చేస్తున్న జై సైదిరెడ్డి, వేముల శేఖర్ పై ఖమ్మం జిల్లా వైరా పోలీస్ స్టేషన్ల 475 అసోసియేషన్ ఫిర్యాదు..

**ఖమ్మం/వైరా డిసెంబర్ 29 (అక్షరంన్యూస్)**



తెలంగాణ రాష్ట్రంలోని కాంట్రాక్ట్ లెక్చరలు ఉద్యోగుల క్రమబద్ధీకరణ పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును మిస్ ఇన్ఫర్మేషన్ మిస్ ఇంటర్ప్రిటేడ్ చేస్తూ ప్రభుత్వ అధికారులను ప్రభుత్వమునకు మరియు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ సమితి (రిజిస్ట్రేషన్ నెంబర్ 561/2023) అధ్యక్ష ,కార్యదర్శులు శ్రీ జై సైదులు రెడ్డి ( స్కూల్ అసిస్టెంట్ ,హిందీ యాదాద్రి భువనగిరి జిల్లా), వేముల శేఖర్ (జూనియర్ లెక్చరర్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాల జనగామ కో ఎడ్యుకేషన్) ఈరోజు ఖమ్మం జిల్లా వైరా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులు / లెక్చరర్ల క్రమబద్ధీకరించడానికి 2016 లో అప్పటి ప్రభుత్వం జీవో నెంబర్ 16 జారీ చేయడం జరిగిన తెలుపుతూ గతంలో సుప్రీంకోర్టులో క్రమబద్ధీకరణ పై సానుకూలమైన తీర్పు రావడంతో 2023 మే నెలలో కాంట్రాక్ట్ లెక్చరర్ ఉద్యోగులను క్రమబద్ధీకరించడం జరిగిందని తెలిపారు. అనంతరం క్రమబద్ధీకరణ పై కొంతమంది హైకోర్టులో కేసులు వేయగా పిటిషన్ నెంబర్ 10744,11643,13223,14300,
10744, కేసులో 19/11/2023 గౌరవ తెలంగాణ హైకోర్టు తుది తీర్పునిస్తూ ఇప్పటివరకు క్రమబద్ధీకరణ జరిగిన వారిని తొలగించవద్దని భవిష్యత్తులో కాంట్రాక్టు ఉద్యోగులు జీవో నెంబర్ 16 ప్రకారం క్రమబద్ధీకరించవద్దని తీర్పు ఇవ్వడం జరిగింది అని తెలిపారు కానీ శ్రీ జయ సైదులు రెడ్డి వేముల శేఖర్ హైకోర్టు తీర్పును వక్రీకరిస్తూ రెగ్యులర్ అయిన వారికి వేతనాలు ఇవ్వవద్దని వీరి క్రమబద్ధీకరణను హైకోర్టు కొట్టి వేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి, అధికారులకు వివిధ సామాజిక మాధ్యమాల్లో వారి యొక్క సంఘా లెటర్ ప్యాడ్ ద్వారా ప్రచారం చేస్తూ క్రమబద్ధీకరణ అయిన లెక్చరర్స్ ఉద్యోగుల కుటుంబాలలో వారిలో మానసిక ఆవేదన కారణమవుతున్నారని తెలుపుతూ తెలంగాణ హైకోర్టు తీర్పును కే సైదులు రెడ్డి వేముల శేఖర్ ప్రభుత్వ ఉద్యోగులు అయి ఉండి మిస్ ఇంటర్ప్రిటేషన్ చేస్తున్న వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గతంలోనే ఇంటర్మ్యా కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని అయినా మీరు తమ చర్యలు ఆపకపోవడంతో ఈరోజు ఖమ్మం జిల్లా వైరా పోలీస్ స్టేషన్ లో తమ యొక్క హైకోర్టు న్యాయవాది కే వినయ్ కుమార్ ఆధ్వర్యంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ వంశీకృష్ణ భాగ్యరాజ్ కి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ హైకోర్టు లాయర్ వినయ్ కుమార్ మరియు ఖమ్మం జిల్లా 475 అధ్యక్ష , కార్యదర్శులు కొండ వినోద్ బాబు ,గుమ్మడి మల్లయ్య, రాష్ట్ర కౌన్సిలర్ కంచర్ల శ్రీకాంత్ రాష్ట్ర నాయకులు ప్రముఖ వాగ్గేయకారుడు వెంకట ముత్యం, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రిమోట్ సెన్సింగ్ ద్వారానే సాగువిస్తీర్ణం గుర్తింపు..

**సాగుభూములకే రైతుభరోసా.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు**

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 29 (అక్షరంన్యూస్)**

:రైతుభరోసా కోసం రిమోట్ సెన్సింగ్ ద్వారా సాగు విస్తీర్ణాన్ని గుర్తిం చనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. సాగులో ఉన్న భూమికి మాత్రమే రైతు భరోసా పెట్టుబడి సాయం అందించాలనేదే తమ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. శనివారం సెక్రె టేరియట్ లో వివిధ కంపెనీల ప్రతినిధులతో నిర్వ హించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. సాగు వివరాలను వ్యవసా య విస్తీర్ణాధికారులు ఎప్ప టికప్పుడు నమోదు చేస్తు న్నారని గుర్తు చేశారు. అయితే రైతుభరోసా అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటా ద్వారా సాగు భూముల విస్తీర్ణం, సాగును అనువు కాని భూములు, ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైందనే వివరాలను రిమోట్ సెన్సింగ్ విధానం ద్వారా అంచనా వేయనున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా పంటల ఆరోగ్య స్థితి, ఎదుగుదల, చీడపీడల గుర్తింపు, పంటనష్టాన్ని అంచనా వేయడం, పంటల బీమా అమలు కోసమూ నూతన సాంకేతికను అందిపుచ్చుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా గతంలో చేపట్టిన ప్రాజెక్ట్ వివరాలతో పాటు, శ్యాంపిల్స్ గా రెండు మండలాల వివరాలను వివిధ కంపెనీల ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. సాగుకు అనువు కాని ప్రాంతాలను డిజిటల్ మ్యాప్స్ ద్వారా చూపించారు. కంపెనీల ప్రతినిధులు పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని, సాంకేతిక కమిటీ వీటన్నిటిని పరిశీలించి మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయం మేరకు, కేబినెట్ ఆమో దానికి పంపిస్తామని స్పష్టంచేశారు. సమావే శంలో వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన

## మందుబాబులకు మూడు రోజులు శిక్ష...



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 29 (అక్షరంన్యూస్)**

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన మందుబాబులకు ఖమ్మం స్పెషల్ జ్యుడీషయల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి మూడు రోజులు శిక్ష విధించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు ఆకస్మికంగా రోడ్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ....మద్యం మత్తులో పట్టుబడిన వారిపై న్యాయస్థానాల్లో ఛార్జ్‌షీట్‌లు దాఖలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల మద్యం సేవిస్తూ తనిఖీల్లో పట్టుబడిన నగరానికి చెందిన ఆటో డ్రైవర్ కు మూడు రోజులు శిక్ష విధించడంతో పాటు మరికొందరి రెండు వేల నుండి మూడు వేల వరకు జరిమానా విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఇటీవల రోడ్డు ప్రమాదాల సంఖ్య భారీగా పెరుగుతోందని, ఒక్కరి అజాగ్రత్త ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపుతోందని అన్నారు. కొన్నిసార్లు మనం కరెక్టుగానే వెళ్తున్నా, అవతలి వారి నిర్లక్ష్యం మన ప్రాణాలను హరిస్తోందని, అయితే ఎక్కువ కేసుల్లో ప్రమాదాలకు మద్యం మత్తే కారణం అవుతున్నాయని అన్నారు. మందేసి రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని అన్నారు. ఈ క్రమంలోనే రోడ్డు ప్రమాద నివారణే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

# ఫోటోగ్రాఫర్స్ ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి..

**వైరా ఫోటోగ్రాఫి అధ్యక్షులు నాగేశ్వరరావు**

**ఖమ్మం /వైరా డిసెంబర్ 29 (అక్షరంన్యూస్)**



ఖమ్మం జిల్లా వైరా రిజర్వాయర్ నందు వైరా మండల ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షులు తెల్లపుట్ట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు ఎక్కిరాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని ఫోటోగ్రాఫర్స్ అందరూ కూడా నిరుపేద వారిని వారందరూ కూడా సంవత్సరకాలం లో ఉండే 12 నెలలో వారికి మాత్రం పూర్తి స్థాయిలో మూడు నెలలు మాత్రమే ఫోటోగ్రఫీ ఉంటుందని. మిగతా నెలలు వారికి కుటుంబం కలవడం కూడా ఇబ్బందికరంగా ఉంటుందని వారి పేర్కొన్నారు. తక్షణమే తెలంగాణ ప్రభుత్వం ఫోటోగ్రాఫర్స్ పై దృష్టి పెట్టి ఇందిరమ్మ ఇల్లు, నిరుపేద ఫోటోగ్రాఫర్స్ కి బతుకుదెరువు కోసం రుణాలు, ఫోటోగ్రఫీ ఐడి కలిగిన వారందరికీ కూడా హెల్త్ కార్డు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ముత్యాల నాగేశ్వరరావు, కాంద్ర శ్రీనివాసరావు, చీకటి చలపతి, కాకాటి వినోద్ కుమార్, పమ్మీ ప్రవీణ్, గద్వాల రవీందర్, షేక్ అక్రమ్, బాబురావు, పూర్ణ కంటి కిషోర్, నవీన్ శబరి అయ్యప్ప, ప్రభ, హరి, వంశీ, అరుణ్ పాండు, పలువురు ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం ప్రాణదానంతో సమానం..

**మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత**

**మార్పు స్వచ్ఛంద సంస్థ రక్తదానం శిబిరం విజయవంతం...**



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 29 (అక్షరంన్యూస్)**

మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ప్రభుత్వ పాఠశాల నందు రక్త దానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. పలు ప్రాంతాల యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని అన్నారు. శీతాకాలం సీజన్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో తలసేమియా చిన్నారులు రక్తం లభించక చాలా యిబ్బంది పడుతున్నారని, యువత సామాజిక బాధ్యతతో విరివిగా రక్త దానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్ రావు, ఆదూరి ప్రేమ్ కుమార్, రవికుమార్, తిరుపతయ్య, మాదినేని నాగరాణి, జి.వి.రోహన్, రఘు, గుడిమెట్ల రాకేష్, బాలరాజు, ప్రశాంత్, మోదుగు నాగరాణి, సురేష్, వాసు, అయ్యప్ప, అభినయ్, నరెందర్, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని విమర్శించటం అంటే మహిళలను అగౌరవ పరచడమే..

**ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ**



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 29 (అక్షరంన్యూస్)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్ల అంబేద్కర్ ను అగౌరపరిచేలా పార్లమెంట్లో ఒక బాధ్యతగల హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగంలో మహిళా హక్కులను అవమానించినట్లే అని ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ అన్నారు. ఆదివారం ఐద్వా వైరా పట్టణ కమిటీ సమావేశం బొంతు సమత అధ్యక్షతన బోడేపూడి భవనంలో జరిగింది. ఈ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్రం వచ్చేనాటికి వివిధ కులాలు, వివిధ జాతులు, వివిధ మతాలు వివిధ ప్రాంతాలు, అనేక సంస్కృతులు సంప్రదాయాలతో ఉందని, ఆనాటి నుంచి నేటి వరకు దీర్ఘకాలికంగా ముందుచూపుతో వివిధ దేశాల అనుభవాలను భారతదేశ ప్రజలను ముఖ్యంగా మహిళలు పట్ల సమానత్వాన్ని కాపాడేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని నేడు బిజెపి ప్రభుత్వం మార్చేయాలనే పద్ధతిని అవలంబించడం చాలా దుర్మార్గమని, రాజ్యాంగంలో మహిళా రక్షణ కోసం చేసిన చట్టాలు, అభివృద్ధి కోసం పొందుపరిచిన సంస్కరణలు పాలకులు అమలు చేసే దాంట్లో నిర్లక్ష్యం వల్లనే నేటికి మహిళలు అనేక దాడులు హింసలకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేయటం వల్ల ప్రజలకి ఉపయోగపడుతుందని, రాజకీయ కుట్రతో మనువాదాన్ని చొప్పించి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన తర్వాత మళ్లీ మనల్ని వెనక్కి తీసుకుపోయే ప్రమాద ఘంటికలు కనపడుతున్నాయని అన్నారు. దేశంలో జమిలి ఎన్నికల పేరుతో భారత దేశంలో రాజకీయాధిపత్యాన్ని చలాయించాలని బిజెపి భావిస్తుందని, దేశ ప్రజల దీనిని అర్థం చేసుకొని బిజెపి తీసుకునే విధానాన్ని వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, జిల్లా కమిటీ సభ్యురాలు గుడిమెట్ల రజిత, పట్టణ కార్యదర్శి తోట కృష్ణవేణి, నాయకులు బత్తుల ప్రమీల, కాంసాని మల్లికాంబ, తాటి కృష్ణకుమారి, మాడపాటి సుజాత, భూక్యా విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నది ఉన్నట్టుగా అంటే ఉలిక్కిపాటు ఎందుకు

**-మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 29 అక్షరం న్యూస్:**

ఉన్నది ఉన్నట్టుగా అంటే ఉలిక్కిపాటు ఎందుకని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ విమర్శించారు. ఆదివారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇద్దరు పోలీస్ అధికారులు కనీసం వార్డు మెంబర్ కూడా కానీ ఒక కాంగ్రెస్ నాయకుని ఇంటికి వెళ్లి శాలువాలు కప్పించుకోవడం ఎంతవరకు సమంజసమని మా నాయకుడు పోలీసులను ప్రశ్నిస్తే పాపం ఈ కాంగ్రెస్ నాయకుని అహం దెబ్బతిన్నట్లున్నదని ఆయన ఎద్దేవా చేశారు. పోలీస్ శాఖ పారదర్శకంగా పనిచేయాలి కానీ అధికార పార్టీ నాయకులకు మోకరిల్లి ఆ శాఖ ప్రతిష్ట దెబ్బతీయొద్దు. తాను శాలువా కప్పిన ఆ ఇద్దరు ఏసీపీలకు తనతో వ్యక్తిగత సంబంధాలున్నాయని చెప్తున్న సదరు నాయకుడు ఆ వ్యక్తిగత సంబంధాలను అడ్డం పెట్టుకునే మాపై అక్రమ కేసులు పెట్టిస్తున్నాడా? అని ప్రశ్నించారు. మా నాయకుని ఒక మాట అంటే మేము మీ నాయకుని వంద మాటలు అంటామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆరెస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్, రైతుబంధు అధ్యక్షుడు మాధరవేణి కుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, నాయకులు కొండవేన ఓదెలు,సుధాకర్ మేడగొని రాజన్న, ఆసం తిరుపతి, బాద్రపు ప్రశాంత్, గద్దల శంకర్, మట్ట రాజు, కాట అనిల్, ఇజ్జగిరి సాకేత్, బండి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు దిగ్గజ నాయకుడు ధర్మన్న



-ప్రజా సంక్షేమ కోసం నిరంతర పోరాటం చేసిన మహానేత...సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి.

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 29.**

భారత కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నేత ప్రజా నాయకుడు అమరజీవి కామ్రేడ్ బి ధర్మన్న అని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక కొండపల్లి గోపాల్ రావు నగర్ లో ధర్మన్న స్తూపం దగ్గర ధర్మన్న 24వ వర్ధంతి సభను చింతకుంట్ల వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. తొలత ధర్మన్న స్తూపానికి సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సార్దిరెడ్డి ధర్మన్న సతీమణి 36వ వార్డు కౌన్సిలర్ బి నీరజారెడ్డి ధర్మన్న, ధర్మన్న కుమారుడు ఎన్నారై బి రంజిత్ రెడ్డి, పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటుచేసిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ మానుకోట కమ్యూనిస్టు ఉద్యమంలో చరిత్రలో నిలిచిపోయే దిగ్గజ నాయకుడు అమరజీవి బి ధర్మన్న అని కొనియాడారు , ధర్మన్న మానుకోట ప్రాంత ప్రజా ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు అని అన్నారు, మానుకోట ఉద్యమంలో ఆరోజుల్లో ఎన్ని సమస్యలు ఎదురైనా అక్రమ కేసులు నిర్బంధాలు పెట్టిన ఎదురొడ్డి ప్రజల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి ధర్మన్న అని అన్నారు. నాడు ఎన్నికల్లో ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేగా గెలిపించడంలో ధర్మన్న పాత్ర గొప్పదని అన్నారు, వేలాది మందికి భూ పోరాటం ద్వారా ఇంటి స్థలాలు పంచిన ఘన చరిత్ర ధర్మన్నది అన్నారు, ధర్మన్న చిన్నతనం నుండే మంచి క్రీడాకారుడుగా అనునిత్యం ప్రజల కోసం తపించే ఉద్యమ నాయకుడిగా ఎదుటివారు కష్టాల్లో ఉంటే సహాయం చేసి గుణాన్ని చిన్ననాటి నుండే అలవర్చుకుని నాటి నుండే ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని కొనియాడారు, ఈ ప్రాంత ఉద్యమంలో ఏ చెట్టును అడిగిన ఏ గుట్టని అడిగినా ఏ పుట్టనడిగినా ధర్మన్న పేరు వినబడుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో సిపిఐ నిర్వహించిన ప్రజా పోరాటాలలో ధర్మన్న పేరు చరిత్రలో లిఖించబడుతుంది అని కొనియాడారు నాడు కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామ సర్పంచ్ గా గెలిచి ఆ ప్రాంతంలో ప్రజల సమస్యలను పరిష్కరించిన మహా నాయకుడు ధర్మన్న అని



కొనియాడారు. కుటుంబాన్ని సైతం వదిలి ప్రజల్లోనే కుటుంబాన్ని చూసుకునే వారని అన్నారు, రానున్న కాలంలో ధర్మన్న స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తాం అన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో, పట్టణంలో సిపిఐ అభ్యర్థులను గెలిపించుకుంటామని పిలుపునిచ్చారు. ముఖ్యంగా వంద సంవత్సరాల గలిగిన సిపిఐ ఉద్యమంలో ధర్మన్న స్థానం ప్రత్యేకమైనదిగా కొనియాడారు. ఈ వర్ధంతి సభలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, ధర్మన్న సతీమణి 36వ వార్డు కౌన్సిలర్ బి నీరజారెడ్డి ధర్మన్న, ధర్మన్న కుమారుడు ఎన్నారై బి రంజిత్ రెడ్డి పెరుగు కుమార్ రీషపల్లి నవీన్, మామిండ్ల సాంబలక్ష్మి కట్లోజు పాండురంగ చారి వీరవెల్లి రవి వెలుగు శ్రావణ్ మేక వీరన్న కేదాసు రమేష్ ఆబోతు అశోక్ వంకాయలపాటి చిరంజీవి అజ్మీరా వేణు మాలోతు రవీందర్ కూరాకుల పాల్ మంద శంకర్ తండా శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులపై వివక్ష.

-అండగా ఉండాల్సిన సిడబ్ల్యుసి ఎదుటనే మోకాళ్లపై నిరీక్షణ.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 29.**

తల్లిదండ్రులు లేని వారిపై వివక్ష చూపించడం బాధాకరమైన విషయం. పిల్లల సంరక్షణ, వారికి ఎలాంటి అగౌరవం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కలిగిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ బాధ్యుల సమక్షంలోనే అనాధ పిల్లను మోకాళ్ళపై కూర్చొపెట్టి అవమానించడం పట్ల మేధావులు, పలు సంఘాల నాయకులు, ప్రముఖులు నుంచి పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అనాధలకు అండగా ఉంటాం.. ప్రోత్సహిస్తామంటూ ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తూ సహకరిస్తూ ఉంటాయి. సంస్థలు, ప్రముఖులు వారి ఆనందం కోసం పిల్లలకు బిస్కెట్లు నిత్యవసర సరుకులు అందజేస్తూ వారివారి దాతృత్వాన్ని చాటుకుంటారు. ఈ కార్యక్రమంలో తెలిసో తెలియకో పిల్లలను కింద కూర్చోబెట్టడం, మోకాళ్ళపై నిలపెట్టి పిల్లలను మానసికంగా బాధించడం జరుగుతూనే ఉంటుంది. కానీ నిన్న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆశా భవన్ ప్రైవేట్ హోంలో అనాధ పిల్లలకు ఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అందించిన కిట్ పంపిణీ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ బాధ్యులు భాగస్వాములు కావడం అట్టి కార్యక్రమంలో పిల్లలను మోకాళ్ళపై నిలబెట్టబడి ఉండటంతో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పనితీరుపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.

నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ..
వైరా లైన్స్ క్లబ్ కంటి హాస్పిటల్ సంయుక్తంగా

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం..



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 29 (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ కంటి హాస్పిటల్ నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది... నేలకొండపల్లి మండలంలోని గౌతమి కాన్వెంట్ స్కూల్ నందు డాక్టర్ జి రవిచంద్ర కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలో మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. శిబిరాన్ని విజయవంతం చేసిన స్థానికులను అభినందించారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ కాపా మురళీకృష్ణ, జీఎస్టీ కోఆర్డినేటర్ వుండ్రు శ్యాంబాబు జోనల్ చైర్మన్ ఉండ్రు వరలక్ష్మి లకు ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో... ఉండ్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి భక్త రామదాస్ సర్వీస్ సొసైటీ కమిటీ సభ్యులు,లయన్స్ కంటి ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా యాదవులకు రాష్ట్ర, జిల్లా రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి..

అఖిల భారత యాదవ మహాసభ రౌండ్ టేబుల్ సమావేశంలో పలువక్తల డిమాండ్...





**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 29 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా యాదవులకు రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో నామినేటెడ్ పదవులు కల్పించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రాధాన్యత కల్పించాలని, గొర్రెల పెంపకం దారులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వెంటనే అమలు చేయాలని,ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి లోదిగ వెంకన్న యాదవ్ డిమాండ్ చేశారు. ఈరోజు రామకృష్ణ ఫంక్షన్ హాల్ ఖమ్మంలో అఖిలభారత యాదవ మహాసభ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. వక్తలు ప్రసంగిస్తూ బీసీలలో అధిక జనాభా కలిగి, రాజకీయ చైతన్యం కలిగి ఉన్న యాదవులకు రాష్ట్రస్థాయిలో రాజకీయ ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరమని, వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ప్రచారాలకు ఉపయోగించుకొని, యాదవులకు ఎన్నో వాగ్దానాలు చేయడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పాటు ఒక ఏడాది అయినప్పటికీ, ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, మాట తప్పి, అవసరం తీరాక తెప్ప తగలేసినట్లుగా చేస్తే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి, రాబోయే ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతామని, హెచ్చరించారు.

రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవులు కల్పించాలని, జిల్లాలో రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని, మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వెంటనే అమలు చేయాలని, గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గొర్రెల సంఘాలకు జారీ%ఎ% చేసిన జీవోలను అమలు చేయాలని, జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుబాకుల శ్రీనివాస్, దుబాకుల వెంకటేశ్వర్లు, గూదే భద్రయ్య, చేతుల నాగేశ్వరరావు బొల్లి కొమరయ్య మొరిమేకల కోటయ్య, బండారి ప్రభాకర్,పొదిలి సతీష్, తెల్లబోయిన రమణ, లింగరాజు, భారీ విజయ్, బమ్మిడి శ్రీనివాస్, సోమన బోయిన లింగయ్య రాగం మల్లేష్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

నారపోగు వెంకటేశ్వర్లుకి

# బీపీ నాయక్ ఘన నివాళి



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 29 (అక్షరంన్యూస్)**

బోనకల్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నారపోగు వెంకటేశ్వర్లు కి ఘన కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ నివాళులర్పించారు. శనివారం రాత్రి నారపోగు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మరణించాలన్న వార్త తెలుసుకొని, వారి భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసానిచ్చారు. నివాళులర్పించిన వారిలో బీపీ నాయక్ తో పాటు కాంగ్రెస్ నాయకులు అంతోటి వెంకటేశ్వర్లు, గాలి రాముడు, అరుణ్, గు వేణు,భూక్యా రమేష్ నాయక్, సిపిఎం గ్రామ కార్యదర్శి ఉప్పర శ్రీను, టిడిపి యువ నాయకులు గుగులోత్ కిషోర్, ఎమ్మార్పీఎస్ బాధ్యులు అశోక్, మంద నాగరాజు తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## లకావత్ గిరిబాబుని పరామర్శించిన...

జిల్లా కాంగ్రెస్ పార్టీనాయకులు బాదావత్ సైదులు నాయక్



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 29 (అక్షరంన్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి, వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు మాతృమూర్తి లకావత్ లక్ష్మీ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ సైదులు నాయక్ ఆదివారం జూలూరుపాడు మండల పరిధిలోని మాచినేనిపేటతండా గ్రామంలో లకావత్ లక్ష్మీ చిత్రపటానికి నివాళులర్పించి లకావత్ గిరిబాబు ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం తెలియజేశారు. ఆయన వెంట గోగుల నరసింహారావు, అజ్మీర దేవా, బాదావత్ ఉపేందర్, తదితరుల పాల్గొన్నారు

## ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లు ధ్వంసం కోసం

# ఏపిఎంసి చట్టంకు 12 సవరణలు..

కోల్డ్ స్టోరేజ్ లు, జిన్నింగ్ మిల్లులు, గోదాములు తోపాటు రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రవైట్ వ్యవసాయ మార్కెట్ ..
నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం లో ఇంకా పై వ్యవసాయ మార్కెట్లు...
ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లో సరైన అజమాయిషీ లేదు ..ప్రైవేటు వ్యవసాయ మార్కెట్లు నియంత్రణ సాధ్యమా?
సన్న, చిన్న కమతాల రైతులను సాగు కు దూరం చేసే కుట్ర..
రైతు సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 29 (అక్షరంన్యూస్)**

వైరా :- ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లు ధ్వంసం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఏపిఎంసీ చట్టం కు 12 సవరణలు చేస్తు నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం విడుదల చేసింది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం పై చింత నిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన రైతు సదస్సులో రాంబాబు మాట్లాడుతూ రైతులకు సరైన ఆదాయం రావడం లేదు అని అందుకు దేశంలో సన్న, చిన్న కమతాల సాగును సాకుగా చూపి కార్పొరేట్ సంస్థలు సాగులోకి అడుగు పెట్టేందుకు భూమిక సిద్దం చేస్తుంది అన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న 7057 వ్యవసాయ మార్కెట్లో కనీస ఏర్పాట్లు చేసి రైతులకు గిట్టుబాటు ధర లభించే విధం గా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేయాలి తప్ప ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లు కు పోటీగా ప్రైవేట్ యాజమాన్యాల చేతుల్లో ఉన్న కోల్డ్ స్టోరేజ్, జిన్నింగ్ మిల్లులు , గోదాములు కూడా వ్యవసాయ మార్కెట్లు గా గుర్తించడం తోపాటు ప్రతి రెవెన్యూ డివిజన్ లో ప్రవైట్ వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు కు అవకాశం కల్పించడం ద్వారా కార్పొరేట్ సంస్థలు వ్యవసాయ మార్కెట్లు ఏర్పాటు, మరియు స్థానిక సంస్థల రైతు బజార్, కూరగాయల మార్కెట్,గ్రామీణ ప్రాంతాల్లో సంతలు సైతం చైన్ సిస్టం లోకి తీసుకురావాలి అనే అలోచన ప్రమాదకరం అన్నారు, లైసెన్స్, ట్రెండింగ్ విధానం లో మార్పులు మూలం గా కార్పొరేట్ సంస్థలు ఏజెంట్లు మార్కెట్ లను స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని అన్నారు, 2016 లో తీసుకువచ్చిన ఇ నామ్ మార్కెట్ అమలు కావడం లేదు అని అన్నారు, వ్యవసాయ డిజిటలైషన్ పేరుతో రైతులు కార్పొరేట్ సంస్థలు ప్రభావం లోకి జారుకుంటారు అన్నారు, వ్యవసాయ పెట్టుబడులు పెరుగుటకు విత్తనాలు ఎరువులు, పురుగు మందులు ధరలు విపరీతంగా పెరిగాయని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ పరిశోధనలు కోసం 0.4 శాతం ఖర్చు చేస్తుంటే ఇతర దేశాల్లో 1 నుంచి 2 శాతం ఖర్చు చేస్తున్నారు అని మన దేశంలో కార్పొరేట్ సంస్థలు పై ఆధారపడి వ్యవసాయం కొనసాగుతోంది అన్నారు. భవిష్యత్తులో సన్న, చిన్న కారు రైతులు వ్యవసాయం దివాళా తీసే అవకాశం ఉందని, వ్యవసాయ రంగం పరిరక్షణ కోసం రైతులు పోరాటం అవసరం అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు, మాజీ ఎంపిపి బొంతు సమత, పారుపల్లి కృష్ణారావు,కురగుంట్ల శ్రీనివాసరావు,నారి కొండ అమరేంద్ర, పారుపల్లి శ్రీనాధ్, రుద్రాక్షల నరసింహా చారి, మల్లెంపాటి ప్రసాద్,వడ్లమూడి మధు , ఎస్ డి పాషా, పాసంగులపాటి చలపతిరావు ,అమరనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చేతులు కాలాక ఆకుల పట్టిన చోద్యంగా ఉంది

**౹-రాష్ట్ర ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు స్పందించాలి... పురపాలక సంఘ సిపిఐ పార్టీ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి.**


**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 29.**

చేతులు కాలాక ఆకులు పట్టిన చోద్యముగా పురపాలక సంఘ చైర్మన్ పరిస్థితి ఉందని పురపాలక సంఘ సిపిఐ పార్టీ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు రాష్ట్రంలో భారాస ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పురపాలక సంఘ పరిధిలోని కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను పట్టించుకోకుండా, ఇప్పుడు పురపాలక సంఘ చైర్మన్,భారాస పాలకమండలి సభ్యులు వాటిపై కలెక్టర్ కు వినతి పత్రాలు ఇవ్వడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పురపాలక సంఘ పరిధిలోని ఇందిరా సెంటర్లోని స్థల వేలం భారాస ప్రభుత్వ హాయంలోనే జరిగిన విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. 2015 నుండి ప్రభుత్వ క్లబ్ ను మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోవాలని సిపిఐ కౌన్సిలర్లు, సిపిఐ శ్రేణులు పోరాటం చేసింది ప్రజలందరికీ తెలుసని అన్నారు, ఇప్పుడు ప్రభుత్వ క్లబ్ పై మీరు మాట్లాడడమే అంటే హాస్యాస్పదంగా ఉన్నదని దుయ్యబట్టారు, ముఖ్యంగా ఇందిరా సెంటర్లో గల కోట్ల విలువచేసే ప్రభుత్వ స్థలం వేలం వేసింది మీ ప్రభుత్వమే కదా అని అన్నారు అప్పుడు వేలం వేయకుండా ప్రభుత్వ స్థలం స్వాధీనం చేసుకోవాలని మున్సిపాలిటీలో ప్రజాక్షేత్రంలో ఉద్యమం చేసింది నాటినేటి సిపిఐ కౌన్సిలర్లు మరియు సిపిఐ శ్రేణులే కదా అన్నారు, నాడు ఓసీ క్లబ్ ను కబ్జా చేసేందుకు



ప్రయత్నించింది నాటి మీ భారాస ప్రభుత్వ పెద్దలే కదా అని అన్నారు, నాడు వీధి వ్యాపారులకు గుంచి దారులకు అండగా ఉండి వెండింగ్ జోన్ ఏర్పాటు చేయాలని సిపిఐ కౌన్సిలర్లు కదా పోరాటం చేసింది అని అప్పుడు ఇదే బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఏమీ మాట్లాడలేదే అని అన్నారు, 2015 నుండి ప్రభుత్వ క్లబ్ ను, ఇందిరా సెంటర్ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని పోరాటం చేసింది సిపిఐ అని అన్నారు,, నాడు ఇదే టిఆర్ఎస్ చైర్మన్, కౌన్సిలర్లు నోరు మెదపలేదేమి అని అన్నారు,, ఇప్పుడు వినతులు ఇవ్వడం అంటే %దీ=ా% నేతలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని బిఆర్ఎస్ కు ప్రజలే తగిన బుద్ధి చెప్పారని అన్నారు.ఓసి క్లబ్ ప్రభుత్వం మున్సిపాలిటీ స్వాధీనం చేసుకునే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఓసి క్లబ్, ఇందిరా సెంటర్ స్థలం పై కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరారు.ఈ సమావేశంలో పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి వీరవెల్లి రవి వెలుగు శ్రావణ్ నర్రా శ్రావణ్ ఎండి ఫాతిమా కేదాసు రమేష్ మేక వీరన్న ఆబోతు అశోక్ చిరంజీవి వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సావిత్రి ని సన్మానించిన గ్రామస్తులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -29(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన కుర్ర సావిత్రిని ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడం తో గ్రామస్తులు, నాయకులు శాలువా తో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తు లో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు సన్మానించి న వారిలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య గూడెం మాజీ ఉప సర్పంచ్ శాడా శ్రీనివాస్ , మాజీ ఏ ఎం సి డైరెక్టర్ కోలా పరుశరాములు గౌడ్, బాలయ్య, రాజలింగం, రాజనర్సు గ్రామస్తులు ఉన్నారు

## ఎల్లాపు లు ఐక్యంగా ఉండి హక్కుల కోసం

# పోరాడి సాధించుకోవాలి

**ఎల్లాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ**



**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ 29: అక్షరం న్యూస్**

ఎల్లాపు కులస్తులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడి సాధించుకోవాలని జెమిని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ చంద మురళి మనోహర్ రావు పిలుపునిచ్చారు.ఆదివారం గోదావరిఖని పట్టణంలోని ఎ.రావు ఎటర్నా ఆవరణలో ఎల్లాపు సంఘం నాయకులతో కలిసి సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.అనంతరం గోదావరిఖని యూనిట్ ఎల్లాపు సంఘం గౌరవ అద్యక్షులు పుప్పాల విక్రమసింహారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సంఘం అద్యక్షులు బేతి ప్రభాకర్ రావు,ప్రదాన కార్యదర్శి తులా నాగేందర్ రావు లు గోదావరిఖని యూనిట్ కుల గణన దరఖాస్తు ఫారములను నమోదు చేసి కుల సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ఎల్లాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కవి బియ్యని తిరుపతికి పురస్కారం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 29 అక్షరం న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలోని అమరజీవి పొట్టి శ్రీరాములు సభా ప్రాంగణం. కే.బి.యన్. కళాశాల ఆవరణలో. 6 వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు శనివారం నిర్వహించారు. ఇందులో జరిగిన కవి సమ్మేళనంలో మంథని జేఎన్టీయూలో సెక్యూరిటీగార్డా విధులు నిర్వహించే బియ్యన తిరుపతి పాల్గొని తెలుగు తల్లి మీద కవిత గానం చేశారు. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన అన్నతమ్ములాగ కలిసి ఉండాలని తన కవిత " గానం చేశాడు. ముఖ్య అతిథిలు ప్రముఖులు కవులు కళాకారులు సినీ రచయితలు ఆయనను అభినందించి శాలువలతో సన్మానించి పురస్కారాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యం. వి జి.భువనేశ్వర్ రావు. రసరాజు, చన్న వెంకట్రామయ్య, శశిరేఖ ధర్మదేవ ప్రసాద్, భువన చంద్ర, జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు, పలువురు సినీ గేయ రచయితలు, తెలంగాన కవులు గోరటి వెంకన్న. సుద్దాల అశోక్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -29(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల పరిధిలోని నామపూర్ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు రు 140000వేల రూపాయల విలువ కల్గిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను గ్రామ కాంగ్రెస్ శ్రేణుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని, అందులో భాగంగానే పేద ప్రజలు అనారోగ్యానికి గురి అయితే ఆదుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసి పేదలను ఆదుకుంటుందని అన్నారు.పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తుంది అని నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.గత పది సంవత్సరాల కాలంలో ఎన్నడులేని విధముగా ప్రజా ఆరోగ్యం పై ఖర్చు చేస్తున్న ప్రజా ప్రభుత్వం అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి ముస్తాబాద్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే భాను రెడ్డి లకు లబ్ధిదారులు.కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నామాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే భాను రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుమల రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండం రాజిరెడ్డి, ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తాడేపు కొమురయ్య , దీకొండ దశరథం, డాకూరి మహేందర్, పోతారం నవీన్ గౌడ్, మెరుగు శివ గౌడ్, బండిపెల్లి నవీన్ గౌడ్,పోతారం వంశీ గౌడ్, కొట్టూరి నవీన్,రాజేందర్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొగలులను ఎదిరించిన చిన్నారుల బలిదానపు త్యాగాలు చరిత్ర

**దేశ చరిత్రలో ఒక అపూర్వ అధ్యాయం "వీర్ బాల్ దివస్"**

**రామగుండం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి: డిసెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సాహిబ్జాదేస్ త్యాగానికి ప్రతీక "వీర్ బాల్ దివస్" అని కొనియాడారు రామగుండం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి. ఆదివారం రామగుండం ఎన్టిపిసి పీకే రామయ్య కాలనీలో ఆ పార్టీ సీనియర్ నాయకులు తోట కుమారస్వామి ఆధ్వర్యంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాయకురాలు సంధ్యారాణి గురు గోవింద్ సింగ్ కుమారులు సాహిబ్జాదా జోరావర్ సింగ్, సాహిబ్జాదా ఫతే సింగ్‌ల చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....గురు గోవింద్ సింగ్ కుమారులు - సాహిబ్‌జాదాస్ బాబా జోరావర్ సింగ్ జీ, బాబా ఫతే సింగ్ జీల బలిదానం గుర్తుగా డిసెంబర్ 26వ తేదీని 'వీర్ బల్ దివస్'గా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రకటించడం, దేశవ్యాప్తంగా ఘనంగా నివాళులు అర్పించడం లక్షలాదిమందికి శక్తి స్ఫూర్తిగా నిలుస్తుంది అని అన్నారు. మొఘలులను ఎదిరించిన ఆ చిన్నారుల బలిదానపు త్యాగాలు ప్రశంసనీయమని అన్నారు. వీర్ బాల్ దివస్ భారత దేశ చరిత్రలోని ఒక అపూర్వ అధ్యాయాన్ని గుర్తు చేస్తుందని తెలిపారు. నేటి బాలలు సైతం అదే స్ఫూర్తితో జీవితంలో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీశ్,తోట కుమార స్వామి, ఆశిష్ అగర్వాల్,విక్రమ్ ఆదిత్య,సదానందం,పల్లికొండ నర్సింగ్,ప్రకాశ్,రఘు సింగ్,అజీత్ సింగ్,దుర్గా ప్రసాద్,మంగళ సింగ్,లోచన సింగ్,అనిల్ సింగ్,విక్రం సింగ్,జర్నల్ సింగ్,బల్వీర్ సింగ్,దౌలత్ సింగ్,సొరన్ సింగ్,గుల్దీప్ సింగ్,బచన్ సింగ్,అర్జున్ సింగ్,దర్మెందర్ సింగ్,జితెందర్ సింగ్,గోవింద్ సింగ్,కల్యాణ్ సింగ్,కిర్బల్ సింగ్,పవన్ సింగ్,గురునానక్ సింగ్,ఆనంద్ సింగ్,షేర్ సింగ్,జీవన్ మంగ్రాజ్,గోప బందు,పనిగ్రాయ్, వి జయ్ సాగర్, దీప్ టీకే,మాదన్ క్షత్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో రిటైర్డ్ ఉద్యోగులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 29 అక్షరం న్యూస్:**

సెంటినరీ కాలనీ సాయిరాం గార్డెన్ లో ఆదివారం సింగరేణి విశ్రాంతి రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంనికి ముఖ్యఅతిథిగా అడ్రియాల జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఇలాంటి సమావేశం, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఎంతగానో బాగుందని అన్నారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగులందరూ తమ డిమాండ్లను సింగరేణి యాజమాన్యం నెరవేర్చాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. రిటైర్డ్ ఉద్యోగి లేదా అతని భార్య మృతి చెందితే ప్రతి ఒక్కరూ రూ.100 ఆర్థిక సహాయం కింద అందించాలని ఆర్జీ-3 లో ఒక రెస్ట్ హాల్ కు భూమి కేటాయించి, నిర్మాణం చేపట్టాలని, పీ.పీ.ఓ కాపీలు విశ్రాంతి ఉద్యోగుల ఫోన్లకు మెసేజ్ అందేలా చూడాలని, సీపీఆర్ఎంఎస్ స్కీము రూ.20 లక్షల ఇన్సూరెన్స్ కు పెంచాలని, ఈ స్కీము అమౌంట్ బ్యాలెన్స్ మెసేజ్ ద్వారా తెలియజేయాలని తీర్మానించారు. 1.1.2016 నుండి గ్రాడివిటీ ఇప్పించడానికి ప్రయత్నం చేయాలని, దిగిపోయిన కార్మికులకు ప్రతి ఒక్కరికి 150 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని, అధికారులకు ఇస్తున్న మాదిరిగా విశ్రాంతి కార్మికులకు సంవత్సరానికి అవుట్ పేషెంట్ కింద రూ 35వేలు ఇవ్వాలని, ప్రతి లాభాల వాటా నుండి 10 శాతం ఇవ్వాలని, పెన్షన్ ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి రివైజ్ చేయాలని, 11వ వేజ్ బోర్డు లో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్, ఏరియర్స్ ఫిక్సేషన్ చేసి, ఏరియర్స్ ఇవ్వాలని, ప్రతి ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను విశ్రాంతి ఉద్యోగులకు కేటాయించాలని, విశ్రాంతి ఉద్యోగులందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని, ఆరోగ్యశ్రీ కార్డు ఇవ్వాలని వారు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గౌతమ్ శంకరయ్య, వేగోళపు మల్లయ్య, సురభి ప్రసాద్, రాజ సమ్మయ్య, తోట మొండయ్య, పట్నం సత్యనారాయణ, పగడాల జగదీష్,పాముల శేషగిరి, గజేల్లి. వెంకన్న, చెల్కల జవహర్, కొప్పుల రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -29(అక్షరం న్యూస్ )**

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును ముస్తాబాద్ మండలం గూడూరు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు చాకలి బాబు.ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యుడు బత్తిని శంకరయ్య కు రు 21000 వేల రూపాయల విలువ గల చెక్కును స్థానికులతో కలసి లబ్ధిదారుకు అంద చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.లబ్ధిదారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో చాకలిబాలు,కాసులవాదశ్రీను, భూపెల్లిదుర్గయ్య, బత్తినిఅనిల్ చెక్కపల్లి నర్సయ్య చెక్కపల్లిబాను చెక్కపల్లిఎల్లయ్య లు పాల్గొన్నారు

# సీఎం కప్ బాక్సింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన ట్రినిటీ విద్యార్థులు




**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 29 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా స్థాయి సి.యం. కప్-2024 సుల్తానాబాద్ లో బాక్సింగ్ పోటీలు శనివారం రోజున జరిగాయి ఈ పోటీలలో సబ్ జూనియర్ విభాగంలో ట్రినిటీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎ. సుశాంత్ 9వ తరగతి బి.ఆధ్వత్ శివ 7వ తరగతి బాక్సింగ్ లో ప్రతిభ కనబరిచారు ఈనెల 31 మరియు జనవరి 1,2 వ తేదీలలో హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు విద్యార్థుల ఎంపిక పట్ల ట్రీనిటి విద్యాసంస్థల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ దాసరి ప్రశాంత్ రెడ్డి పెద్దపెల్లి మున్సిపాలిటీ చైర్మన్ మమత రెడ్డి కోచ్ రాటే రాకేష్ సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు

# రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కలసిన రంజాన్ నరేష్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -29(అక్షరం న్యూస్ )**

తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డిని ముస్తాబాద్ మండల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో లో గెలుపొందిన రంజాన్ నరేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువా తో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ కాంగ్రెస్ పార్టీని బలపతం చేయడానికి కృషి చేస్తామని చర్చించారు

# టీవీ రంగంలో రూ.4,286 కోట్ల ఒప్పందం.. రిలయన్స్ చేతికి పారామౌంట్ వాటా




దిల్లీ: భారత టీవీ వ్యాపారంలో తమకున్న వాటాలను రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు విక్రయించనున్నట్లు అమెరికాకు చెందిన పారామౌంట్ గ్లోబల్ గురువారం ప్రకటించింది. ఈ మేరకు ఇరు సంస్థల మధ్య 'నిశ్చయాత్మక ఒప్పందం' కుదిరినట్లు వెల్లడించింది. దీనికి నియంత్రణా సంస్థల అనుమతులు లభించాల్సి ఉన్నట్లు తెలిపింది. అలాగే కొన్ని షరతులు కూడా విధించుకున్నట్లు.. వాటికి ఇరు సంస్థలు కట్టుబడితేనే ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేసింది. వయాకామ్ 18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లో పారామౌంట్ గ్లోబల్‌కున్న 13.1 శాతం వాటాలను రూ.4,286 కోట్లతో కొనుగోలు చేసేందుకు ఒప్పందం ఖరారు చేసుకున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. మరోవైపు రిలయన్స్, వయాకామ్ 18, స్టార్ డిస్నీ మధ్య ఏర్పాటు చేయదలచిన జాయింట్ వెంచర్ పూర్తయిన తర్వాతే తాజా కొనుగోలు ఒప్పందం అమల్లోకి వస్తుందని యూఎస్ ఎక్స్ఛేంజీలకు పారామౌంట్ తెలియజేసింది. కొనుగోలు ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా పారామౌంట్ తమ కంటెంట్‌ను వయాకామ్18కు అందిస్తుందని వెల్లడించింది. ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తయితే వయాకామ్‌లో రిలయన్స్ వాటా 70.49 శాతానికి పెరుగుతుంది. రిలయన్స్ షేరు గురువారం 0.50 శాతానికి పైగా పెరిగి రూ.2,881 వద్ద ట్రేడవుతోంది. ఇప్పటికే భారత్‌లో తమ మీడియా వ్యాపార కార్యకలాపాలను విలీనం చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్, అమెరికాకు చెందిన వాల్ట్ డిస్నీ కంపెనీలు ప్రకటించిన విషయం తెలిసిందే. పలు భాషల్లో 120 టీవీ ఛానళ్లు (కలర్స్, స్టార్ ప్లస్, స్టార్ గోల్డ్ లాంటి వినోద ఛానళ్లుబీ స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్ 18 లాంటి క్రీడా ఛానళ్లు), రెండు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు (జియో సినిమా, హాట్‌స్టార్), దేశవ్యాప్తంగా 75 కోట్ల మంది వీక్షకుల సంఖ్యతో భారత మీడియా, వినోద రంగంలో అతిపెద్ద సంస్థగా ఇది నిలుస్తుంది. 'ఒప్పందంలో భాగంగా స్టార్ ఇండియాలో వయాకామ్ 18 మీడియా వ్యాపారం విలీనం అవుతుంద'ని ఇరుసంస్థలు తెలిపాయి. విలీనానంతరం సంస్థ విలువ రూ.70,352 కోట్లుగా (8.5 బిలియన్ డాలర్లు) ఉండొచ్చని అంచనా వేసింది. అలాగే సోనీ, నెట్‌ఫ్లిక్స్ లాంటి సంస్థలతో పోటీపడేందుకు విలీనానంతర సంస్థలో రూ.11,500 కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు రిలయన్స్ అంగీకరించింది.

# 7 నిమిషాల మీటింగ్ పెట్టి.. లేఆఫ్‌లు ప్రకటించిన ఐబీఎం




టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోతలు కొనసాగుతూనే ఉన్నాయి. గతేడాది ఆర్థిక మాంద్యం భయాలతో వేలాది మందిని తొలగించిన సంస్థలు.. ఇప్పుడు కృత్రిమ మేధని అందిపుచ్చుకునేందుకు మళ్లీ లేఆఫ్ లు మొదలుపెట్టాయి. తాజాగా టెక్ దిగ్గజం ఐబీఎం తమ సంస్థలో కొంతమందికి ఉద్వాసన పలికింది. మార్కెటింగ్, కమ్యూనికేషన్స్ డివిజన్లలో లేఆఫ్‌లు ప్రకటించింది. అయితే, కేవలం ఏడు నిమిషాల సమావేశంలో ఈ తొలగింపులపై ప్రకటన రావడంతో ఉద్యోగులు షాక్‌కు గురయ్యారు. ఐబీఎం చీఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ జొనాథన్ అదాషేక్ ఇటీవల సమావేశం నిర్వహించి.. మార్కెటింగ్, కమ్యూనికేషన్ విభాగాల్లో లేఆఫ్‌లు చేస్తున్నమని ప్రకటించినట్లు కంపెనీకి చెందిన విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఎంతమందిని తొలగించారన్నదానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. దీనిపై ఐబీఎం ఇంకా అధికారిక ప్రకటన ఇవ్వలేదు. కాగా.. రానున్న ఏళ్లలో చాలా ఉద్యోగాల స్థానంలో కృతిమ మేధను భర్తీ చేయాలని నిర్ణయించుకున్నట్లు గతేడాది కంపెనీ సీఈఓ అరవింద్ కృష్ణ వెల్లడించిన విషయం తెలిసిందే. ఇందుకోసం కొత్త నియామకాలను నిలిపివేయనున్నట్లు తెలిపారు. "రానున్న ఐదేళ్లలో కంపెనీలో దాదాపు 30శాతం ఉద్యోగుల స్థానంలో ఏఐని తీసుకురానున్నాం. ఇందుకోసం మానవ వనరుల వంటి విభాగాల్లో నియామకాలను తగ్గించడం లేదా నిలిపివేయడం చేస్తాం" అని ఆయన ప్రకటించారు. ఐబీఎం ఇప్పటికే గతేడాది పలు విభాగాల్లో వేలాది మందిని తొలగించింది. ఐబీఎం సహా పలు ప్రముఖ కంపెనీల్లో ఈ ఏడాది కూడా లేఆఫ్‌లు కొనసాగుతున్నాయి. 2024లో ఇప్పటివరకు 200లకు పైగా సంస్థలు దాదాపు 50వేల ఉద్యోగాల కోతలు ప్రకటించినట్లు వెబ్‌సైట్ ద్వారా తెలుస్తోంది.

# బిజినెస్

## ఈ పోస్టాఫీసు పథకంతో నెలకు 9 వేలు ఆదాయం



కష్టపడి సంపాదించిన సొమ్ముపై ఎంతో కొంత రాబడి అందరూ కోరుకుంటారు. కొందరేమో రిస్క్ చేసి అధిక ఆదాయం వచ్చే పెట్టుబడుల్ని ఆశ్రయిస్తారు. మరికొందరు మాత్రం ఎలాంటి రిస్క్ లేకుండా స్థిరమైన ఆదాయం ఆశిస్తారు. అలాంటి వారికోసం పోస్టాఫీసు మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ మంచి ఎంపిక. పెట్టుబడికి భద్రత.. స్థిరమైన నెలవారీ ఆదాయం పొందాలనుకొనేవారు ఈ స్కీమ్‌ను పరిశీలించొచ్చు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు ఉద్యోగ విరమణ తర్వాత నెలవారీ ఖర్చుల కోసం కచ్చితమైన ఆదాయం పొందాలనుకొంటే ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుంది. పోస్టాఫీసు అందించే చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పోస్టాఫీసు మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ఒకటి. ఇందులో ఒకేసారి పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టి 5 ఏళ్ల పాటు నెలవారీ ఆదాయం పొందొచ్చు. పెట్టుబడిదారులు డిపాజిట్ చేసిన సొమ్ముకు మార్కెట్‌తో సంబంధం ఉండదు. అంటే మీ డిపాజిట్ సేఫ్ అన్నమాట. స్థిరమైన ఆదాయం అందించే పథకంగా మంచి ప్రజాదరణ పొందింది. ఈ పథకంలో డిపాజిట్ చేయాలనుకుంటే ఈ స్కీమ్ అర్హతలు, వడ్డీ, మెచ్యూరిటీ.. తదితర వివరాలు ఇప్పుడు చూద్దాం.. పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌లో ఖాతాను ఎవరైనా సరే వ్యక్తిగతంగా, జాయింటుగా (గరిష్ఠగా ముగ్గురు వ్యక్తులు) తెరవొచ్చు. 10 ఏళ్లు నిండిన పిల్లల పేరుపై గార్డియన్ (మైనర్ ఖాతా) ఖాతా తెరవొచ్చు. ఈ పథకంలో కనీసం రూ.1,000 పెట్టుబడిగా పెట్టొచ్చు. సింగిల్ ఖాతాలో గరిష్ఠంగా రూ.9 లక్షలు, ఉమ్మడి ఖాతాలో అయితే గరిష్ఠంగా రూ.15 లక్షలు పెట్టుబడి పెట్టొచ్చు. ప్రస్తుతం ఈ పథకంపై 7.4 శాతం వడ్డీ ఇస్తున్నారు. మెచ్యూరిటీ పూర్తయ్యేవరకు ప్రతి నెలా వడ్డీ చెల్లిస్తారు. ఈ పథకం కింద లభించే వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుందనే విషయం గుర్తుంచుకోవాలి. ఎంఐఎస్ ఖాతా తెరిచిన తర్వాత ఐదేళ్లకు మెచ్యూరిటీ పూర్తవుతుంది. ముందస్తు ఉపసంహరణ చేస్తే నిబంధల ప్రకారం వడ్డీపై కొంత శాతాన్ని మినహాయించి మిగిలిన మొత్తాన్ని తిరిగి ఇస్తారు. ఉదాహరణకు.. మీకు నెలవారీ రూ.5,550 ఆదాయం రావాలనుకుంటే రూ.9 లక్షలు ఎంఐఎస్ స్కీమ్‌లో డిపాజిట్ చేయాలి. ఇక జాయింట్ ఖాతా తెరిచి రూ.15 లక్షలు డిపాజిట్ చేసిన వారికి రూ.9,250 నెలవారీ డబ్బు వస్తుంది. మీ నెలవారీ ఖర్చు, కావాలనుకొనే ఆదాయం ఆధారంగా మదుపు చేయొచ్చు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## పుల్లల నడుమ పూల గుత్తులు..

పాలపొడి డబ్బా, ఖాళీ గాజు సీసాలు వంటివి ఇంట్లో వృథాగా



ఉంటే వాటిని అందమైన గృహోపలంకరణలుగా మార్చుకోవచ్చు. కళాత్మకంగా తీర్చిదిద్ది భోజనబల్లకు కొత్తందనాన్ని తీసుకురావొచ్చు. ఎండిన పుల్లలు లేదా వెదురు బద్దలు సేకరించాలి. జిగురు, పురికొస, రంగురంగుల రిబ్బన్లు సిద్ధం చేసుకోవాలి. ఖాళీ సీసాకు బయటివైపు జిగురురాసి, వరుసగా పుల్లలను అంటించి ఆరనివ్వాలి. ఇప్పుడీ సీసాలో మనీప్లాంట్ లేదా ఏదైనా ఇండోర్ మొక్కనుంచి సరిపడా నీరు నింపితే చాలు. గది కిటికీలో ఉంచితే పుల్లలమధ్య మొక్క పెరుగుతున్నట్లు అనిపిస్తుంది. లేదనుకోండి.. రంగురంగుల కాగితాలు, వస్త్రాలతో పూల గుత్తులను సిద్ధం చేసి సర్దితే చూడటానికి ఫ్లవర్‌వాజ్‌లా మారిపోతుంది. దీన్ని టీపాయి లేదా భోజనబల్ల మధ్యలో ఉంచితే కొత్తగా కనిపిస్తుంది.

## పురుషులు ఈ 5 చిట్కాలు...

**-పాటిస్తే జుట్టు రాలడం మరియు చుండ్రు సమస్య దరిచేరదు..**



చల్లని వాతావరణం మీ జుట్టు యొక్క సహజ షైన్‌ను పాడు చేస్తుంది. మీరు జుట్టు దురద, జుట్టు రాలడం లేదా చుండ్రును అనుభవించవచ్చు. అవును, శీతాకాలంలో ప్రజలు తరచుగా ఎదుర్కొనే కొన్ని జుట్టు సమస్యలు ఉన్నాయి. వాటిని నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు. ముఖ్యంగా పురుషులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లని వాతావరణం మీ జుట్టు యొక్క సహజ ప్రకాశాన్ని నాశనం చేస్తుంది. మీరు చలికాలంలో తల దురద, జుట్టు రాలడం లేదా చుండ్రును అనుభవించవచ్చు. అవును, శీతాకాలంలో ప్రజలు తరచుగా ఎదుర్కొనే కొన్ని జుట్టు సమస్యలు ఉన్నాయి. వాటిని విస్మరించడం మంచిది కాదు. ముఖ్యంగా పురుషులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. జుట్టు సంరక్షణ మహిళలకే కాదు పురుషులకు కూడా చాలా అవసరం. చాలా మంది పురుషులు సాధారణంగా తమ జుట్టు ఆరోగ్యం గురించి ఆలోచించరు. పురుషులు తరచుగా జుట్టు సంరక్షణను నిర్లక్ష్యం చేయడానికి ఒక కారణం పొట్టి జుట్టుకు మెయింటెనెన్స్ అవసరం లేదు అనే అపోహ. శీతాకాలంలో జుట్టుకు చాలా శ్రద్ధ మరియు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

**మీ జుట్టుకు నూనె వేయండి :**

చలికాలంలో, మీ చర్మంలాగా మీ తల కూడా పొడిబారుతుంది. ఫలితంగా, జుట్టుకు పోషణ మరియు తేమను అందించడం ఆరోగ్యకరమైన జుట్టును నిర్వహించడానికి చాలా ముఖ్యం. నూనె రాయడానికి అత్యంత భావవంతమైన పద్ధతుల్లో ఒకటి. కొద్దిగా కొబ్బరి, ఆలివ్ లేదా బాదం నూనెను మీ తలకు మసాజ్ చేసి, ఒక గంట లేదా రెండు గంటల పాటు అలాగే ఉంచి, ఆపై కడిగే యండి.

**జుట్టును కండిషనింగ్ చేయడం చాలా అవసరం:**

మీ జుట్టును కండిషన్ చేయడం అనేది డ్యామేజ్ కాకుండా రక్షించడానికి దానిపై రక్షిత పొరను ఉంచడం లాంటిది. ఇది మీ జుట్టును తేమగా ఉంచుతుంది. కాబట్టి, మీరు స్నానం చేసిన తర్వాత ఎల్లప్పుడూ కండీషనర్ ఉపయోగించండి.

**అవసరమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తినండి**

శీతాకాలపు నెలలలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని నిర్వహించండి. మీ ఆహారం మీ జుట్టు ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. నీరు త్రాగండి మరియు ఆరోగ్యకరమైన ఆహారం తినండి. జంక్ ఫుడ్, వేయించిన ఆహారాలు మరియు చక్కెర అధికంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండండి. ఇది మీ జుట్టు ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా మీ మొత్తం ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది.

టోపీలు మరియు టోపీలు కేవలం ఫ్యాషన్ మాత్రమే కాదు, శీతాకాలపు వాతావరణం నుండి మీ చర్మాన్ని కాపాడతాయి. ఇది చల్లని శీతాకాలపు గాలి, మీ ఆఫీసు లేదా ఇంటిలోని మరియు సూర్యుని హానికరమైన కిరణాల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. కాబట్టి, మీరు బయలుదేరే ముందు, మీ తలకు తప్పనిసరిగా స్కార్ఫ్ లేదా టోపిని ధరించండి.

**రోజూ హెయిర్ జెల్‌లను ఉపయోగించవద్దు.**

మీ జుట్టును స్టైల్ చేయడానికి మీరు ప్రతిరోజూ ఉపయోగించే హెయిర్ జెల్స్ జుట్టుకు హాని కలిగిస్తాయి. హెయిర్ జెల్స్ మీ జుట్టును మరియు వివిధ జుట్టు సమస్యలను కలిగిస్తాయి.

## సాంబ్రాణి ధూపం వేద్దామా..!



'సాంబ్రాణి వాసన బానే ఉంటుంది కానీ.. ఆ పొగను ఎక్కువసేపు భరించలేం..!', 'వ్యక్తిగత అవసరాలకు తగినట్లుగా కొత్తకొత్త వస్తువులు వచ్చేస్తున్నట్లు సాంబ్రాణి కూడా తక్కువ పొగతోనూ మంచిమంచి వాసనల్లోనూ దొరికితే ఎంత బాగుంటుందో..!', 'అసలు ధూపం వేయకుండా ఇల్లు సాంబ్రాణి వాసనతో నిండిపోతే..!'...ఇలా కోరుకునేవారికోసం ఇప్పుడు అది కూడా రకరకాలుగా దొరికేస్తోంది తెలుసా...పసిపిల్లలకు తలస్నానం చేయించాక... వాళ్లకు సాంబ్రాణి పొగను వేస్తుంటారు ఇంట్లోని పెద్దవాళ్లు. ఎందుకూ అంటే... తల వెంటనే ఆరిపోతుందనీ, త్వరగా జలుబు చేయదనీ, ఆ వాసన జుట్టుకు పట్టుకోవడంతోపాటూ వాళ్లు మరో రెండుగంటలు ఎక్కువగా నిద్రపోతారనీ చెబుతుంటారు. అందుకే అమ్మమ్మలూ, నానమ్మల కాలం నుంచీ పిల్లలకు సాంబ్రాణి పొగ వేయడాన్ని ఓ సంప్రదాయంగా పాటిస్తున్నారు. అలాగే పూజగదిలో కాస్త సాంబ్రాణిని వెలిగిస్తే, లేదా అప్పుడప్పుడూ దాంతో ఇల్లంతా ధూపం వస్తే పాజిటివ్ ఎనర్జీ సొంతమై... మానసిక సాంత్వన కలుగుతుందనే నమ్మకమూ ఉంది. వీటన్నింటి కారణంగానే నేటికీ సాంబ్రాణి వాడకం తగ్గకుండా కొనసాగుతోంది. అలాంటి సాంబ్రాణి ఇప్పుడు నేటి అవసరాలకు తగినట్లుగా కొత్తకొత్త రూపాల్లోకి మారిపోయి... కోరుకున్న సువాసనలతో, ఆయుర్వేద సుగుణాలతో, నూనె రూపంలో, ఆగరుబత్తీల తరహాలో, తక్కువ పొగ వచ్చేలా... రకరకాలుగా అందుబాటులో ఉంది. కోరుకున్న సువాసనలో...సాధారణంగా అగరుబత్తీలతో పోలిస్తే సాంబ్రాణి వాసన ఎప్పుడూ ఒకేలా ఉంటుంది. కానీ తయారీదారులు ఇందులోనూ కొత్త పరిమళాల్ని చేర్చడంతో సాంబ్రాణి కూడా తులసి, పసుపు, జువ్వాది, కర్పూరం, విభూది, గంధం... తదితర వాసనల్లోనూ దొరుకుతోంది. అంతేకాదు- వట్టివేరు, జటమానసీ, కమలాఫలం/నిమ్మతొక్కలు తదితరాలు కలిపిన ఆయుర్వేద సుగుణాలతోనూ అందుబాటులో ఉంది. అలాగే, దీన్నుంచి వచ్చే సువాసన ఎంత బాగున్నా సరే.. కొందరికి పొగ పడకపోవచ్చు. ఇలాంటివారికి పొగ తక్కువగా వచ్చేలా లో స్మోక్ అగరుబత్తీలనూ తీసుకొచ్చారు. ధూప్‌స్టిక్స్ కూడా కేవలం సాంబ్రాణి సువాసనకే పరిమితం కాకుండా లావెండర్, జాస్మిన్, రోజ్ వంటి పూల సువాసనలతో పరిమళిస్తున్నాయి.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చొప్పదండి/ కరీంనగర్, డిసెంబర్ 29 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991 - 92 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం గుమ్లాపూర్ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలోని ఫంక్షన్ హాల్ లో జరుపుకున్నారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అప్పటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్మాచలం వెంకటరంగయ్య, ఉపాధ్యాయులు విష్ణు ప్రకాష్, అశోక్ రెడ్డి, రంగాచార్యులు హాజరుకాగా, పూర్వ విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులను వారు ఘనంగా సన్మానించారు. తమ గురువులు నేర్పిన బోధన తమకు ఆదర్శంగా నిలిచిందని పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో 91- 92 పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒంటరితనం భరించలేక వివాహిత ఆత్మహత్య



చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 29 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చొప్పదండి పట్టణములోని బీసీ కాలనీ లో 51 సంవత్సరాల వయస్సు గల సుంకేపల్లి శంకరమ్మ నివాసం ఉంటుంది. ఈమెకు ఒక కొడుకు, ఒక బిడ్డ. ఇరువురికి వివాహాలు జరిగినవి. కొడుకు కరీంనగర్ నందు ఉద్యోగం చేస్తున్నాడు,కూతురు గోదావరిఖనిలో ఉంటుంది.మృతురాలు శంకరమ్మ భర్త శంకరయ్య కూడా కరీంనగర్ లో కొడుకు వద్ద ఉంటూ ఒక హాస్టల్లో వాచ్మెన్ గా పనిచేస్తున్నాడని తెలిపారు. శంకరమ్మ ఒక్కతే చొప్పదండిలో ఉంటుందని,ఒంటరితనంతోపాటు ఆరోగ్య సమస్యలు కూడా తోడవడంతో జీవితం పైన విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని, సాయంత్రం ఇంటికి తన కొడుకు సంతోష్ అతని బావమరిది రాజ్ కుమార్ వచ్చి చూడగా ఇంటిలో తలుపులు మూసి ఉన్నవని,తన తల్లిని ఇంత పిలిచినా కూడా తలుపులు తీయకపోయేసరికి అనుమానంతో కిటికీలో నుండి చూడగా రేకుల షెడ్డు రాడుకి చీరతో ఆత్మహత్య చేసుకున్న తన తల్లిని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చినాడని చొప్పదండి పోలీసులు తెలిపారు.ఇట్టి సంఘటనపై మృతురాలి కొడుకు అయిన సుంకేపల్లి సందీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఐసీఐ అవార్డు కార్యక్రమానికి ఏసీసీ మరియు అంబుజా మద్దతు



హైద్రాబాద్/ డిసెంబర్.29/ అక్షరం న్యూస్: డిసెంబర్ 28న జరిగిన ఐసిఐ హైదరాబాద్ సెంటర్ అవార్డుల కార్యక్రమానికి ఏసీసీ మరియు అంబుజా సిమెంట్ మద్దతు ఇచ్చాయి.ఎ.ఎ.ఎ సర్టిఫైడ్ టెక్నాలజీ యొక్క మెరుగైన పద్ధతులతో మెరుగైన నిర్మాణం జరుగుతుందని, ఇది డ్రీమ్ హోమ్‌ను బలంగా మరియు మన్నికగా చేస్తుందని ఈ. ఆర్.సి.ఏడుకొండలు హెడ్ టెక్నికల్ మరియు ఈ.ఆర్.కృష్ణన్ ఉన్ని హాజరైన టెక్నోక్రాట్‌లకు వివరాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎ.సీసీ మరియు అంబుజా టిమ్ లు పాల్గొన్నాయి.

## నూతన సంవత్సర వేడుకలకు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి

**ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ : షాకీర్ అహ్మద్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 29/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి ఎక్సైజ్ సర్కిల్ ప రిధిలో నూతన సంవత్సర వేడుకలను ఫం క్షన్ హాల్ లలో నిర్వహించేందుకు ఎక్సైజ్ శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసు కోవాలనిఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐషాకీర్అహ్మ ద్ సూచించారు ఆదివారం ఆయన విలేక రులతో మాట్లాడుతూఉమ్మడి నిజామాబా ద్ జిల్లాఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ వి సో మిరెడ్డి కామారెడ్డి జిల్లాఎక్సైజ్ సూపరిం టెండెంట్ బిహన్మంతు రావు ఆదేశాల మేర కు ఎల్లారెడ్డి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నూత న సంవత్సర వేడుకలను ఫంక్షన్ హాల్లో ని ర్వహించే ఈవెంట్స్ కోసంఎక్సైజ్ శాఖ నుం చి ముందస్తుఅనుమతితప్పనిసరిగా తీసు కోవాలని అన్నారు బహిరంగ ప్రదేశాల్లో అ నుమతి లేకుండా మద్యం సేవిస్తే కఠిన చ ర్యలు తీసుకుంటామన్నారుహొటల్ ధాబా ల్లో సిట్టింగ్ లకు ఎటువంటి అనుమతి లేద ని ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తీసుకు వచ్చినతరలించినఅట్టిమధ్యాన్నిసీజ్ చేసి కేసులునమోదుచేస్తామనిహెచ్చరించారు.

## పేద కుటుంబాన్ని ఆదుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు: కురుమసాయిబాబా



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 29/అక్షరంన్యూస్: ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారిని ఆదుకుంటూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా తనవంతు సహాయాన్నిఅందజేస్తున్నారు ఆదివా రం మండలకేంద్రంలోనిమల్కాపూర్ గ్రామానికి చెందినఓనిరుపేద కుటుంబానికి ఆయ న తనవంతు సహాయంగాబియ్యం బస్తాలతో పాటు ఆర్థిక సాయం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతిపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎలాంటి కష్టం వచ్చినాఎల్లవేళలా సంప్రదించవచ్చనీ సూ చించారు ఈ కార్యక్రమంలోమాజీ జడ్పిటిసి ఉషా గౌడ్ మండల యూత్ కాంగ్రెస్ వ ర్కింగ్ ప్రెసిడెంట్ ఆశమల్ల సాయిబాబా శ్రీ నివాస్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## రేపు ఝరాసంగం కు ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు రాక



సంగారెడ్డి / జహీరాబాద్ /ఝరాసంగం / డిసెంబర్ 29 /అక్షరం న్యూస్

ఝరాసంగం మండల కేంద్రం లో ముస్లిం ల కోసం నిర్మిస్తున్న షాదీకన పనులను పరిశీలించెందుకు జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు సోమవారం ఉదయం 10 గంటలకు విచ్చేస్తున్నట్లు మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు వెంకటేశం ఒక ప్రకటనలో తెలిపారు.

## మాజీ మంత్రి స్వర్గీయ మొహమ్మద్ ఫరీదుద్దీన్ మూడవ వర్ధంతి



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 29 /అక్షరం న్యూస్

మాజీ మంత్రి స్వర్గీయ మొహమ్మద్ ఫరీదుద్దీన్ మూడవ వర్ధంతి సందర్భంగా స్వగ్రామమైన హొతి బి ముస్లిం స్మశాన వాటికలో వారి యొక్క కుమారుడు మాజీ టీజీఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ బృందం చదర్ సమర్పించి జయారత్ అనంతరం నివాళులు అర్పించి దేవునితో ప్రార్థించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో నాయకులు, అధికారులు, వివిధ పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు. తమ ప్రియతమ నాయకుడిని కోల్పోవడం చాలా విచారకరమైన విషయం అని.. ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా అన్ని ప్రాంతాల నాయకులు ఈ వర్ధంతికి హాజరై.నివాళీలు అర్పించారు.

## వక్ఫ్ బిల్లునూ ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకొం..

**జమాతే హింద్ ప్రెసిడెంట్ మౌలానా సయ్యద్ అజహర్ మదనీ**




సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / డిసెంబర్ 29 /అక్షరం న్యూస్

న్యాల్కాల్ మండలంలోని హద్నూర్ గ్రామంలో నిర్వహించిన జనీయత్ హింద్ మహాసభ లో ప్రసంగిస్తూ రాజ్యాంగం మార్చాలని వక్ఫ్ బిల్లు ప్రవేశ పెట్టేలా చేసే శక్తును వ్యతిరేకిస్తూ బిల్లును ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకొ%శీ% అని దేశ విభజన శాంతియుత వాతావరణం ఉన్న చోట విభజన అనే కొన్ని శక్తులు పని చేస్తూ దేశాన్ని నాశనం చేస్తున్నాయి దానికి వేతిరేకిస్తూ భారత దేశం లో రాజ్యాంగం మార్చాలని చూస్తున్న వారికి వ్యతిరేకించాలని భారతదేశం లో పుట్టినమ్ భారత దేశం మట్టిలో కలుస్తాం దేశం ఒక తాటి పైన భిన్నత్వం లో ఏకత్వం లా సెక్యులర్ గా కలిసి ఉండాలని ప్రతి ఒక్కరూ దేశ ప్రతిష్ఠ కాపాడాలని శాంతియుత వాతావరణం ఏర్పాటు ఉండాలని దేశ రక్షణ కొరకు ముందుండి పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఫరూక్ సహబ్ మొహమ్మద్ జమిర్ ,మిర్ రాజీయొద్దిన్ అలి మక్సుద్ , యూనూస్ , ఖిజర్ యాఫై, బాధీర్ ,షబ్బీర్ ఖాన్ , ఆసిఫ్ ఖాన్, షకీల్ సమీయుద్దీన్, కలీం,ముక్తార్,తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులకు రక్త పరీక్షలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 29/అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి పట్టణంలోని బిం దర్ లోఆదివారం భవన నిర్మాణ రంగాల కార్మిక శాఖ ఆధ్వర్యంలో కార్మికులకు ఉచి త రక్త పరీక్షలను నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులందరూ ఉచిత సేవలను వినియోగించుకోవాలని ప్ర తి కార్మికుడు లేబర్ కార్డు కలిగి ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిఎస్సి హె ల్త్ క్యాంప్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ నాయక్ జి ల్లా కోఆర్డినేటర్ సాయన్నఎల్లారెడ్డిమండల కార్మిక నాయకులు జిల్లా కోశాధికారి ధ్యాన బోయిన శ్యామ్ మేస్త్రి బెల్దర్ తూకారాం సం గమేశ్వర్ మేస్త్రి గణేష్ మేస్త్రి ఎంఐఎంపట్టణ అధ్యక్షుడు జిల్లా ప్రచార కార్యదర్శి అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు

## మైనార్టీ సోదరులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేసిన యూత్ నాయకులు



సంగారెడ్డి / జహీరాబాద్ /న్యాల్కల్ / డిసెంబర్ 29 /అక్షరం న్యూస్

న్యాల్కల్ మండలం హద్నూర్ లో ఆదివారం నిర్వహించిన జమీయతే హింద్ మహాసభకి విచ్చేసిన మైనార్టీ సోదరులకు పండ్లు %డ% వాటర్ బాటిల్స్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి. కిరణ్ కుమార్ గౌడ్ ఆదివారం పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో న్యాల్కల్ మండల నాయకులు, మైనార్టీ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 29 /అక్షరం న్యూస్

బిఆర్ఎస్ పార్టీ బంజారా యువ నేత సంజీవ్ కు జన్మదిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,ఎస్టీ సెల్ అధ్యక్షులు హిరు రాథోడ్ , మొగుడంపల్లి మండల పార్టీ జనరల్ సెక్రెటరీ బానొత్తు గోపాల్,మాజి సర్పంచ్ తిమోతి,నాయకులు నరేష్ చౌహాన్,చందర్ ,సికెందర్,రాథోడ్ చెందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాలతో స్నేహం పెరుగుతుంది

**క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎస్ ఐ నరేష్**



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 29 /అక్షరం న్యూస్

క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహ సంబంధాలు పెరుగుతాయని ఝరాసంగం ఎస్ ఐ నరేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని ఝరాసంగం లో కమల్ పల్లి హనుమన్న పాటిల్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను చిలపల్లి మాజీ ఎంపిటిసి హఫీజ్ ఝరాసంగం మాజీ సర్పంచ్ జగదీశ్వర్ హనుమన్నపాటిల్ తనయుడు విజయ్ పాటిల్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసముతో పాటు శారీర దారుఢ్యం పెరుగుతుందన్నార. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు సద్దాం, జావీద్, ఇసాం, కాజా, లను అభినందించారు. మొదటి రోజు సింగీతం ఝరాసంఘం జట్టుల క్రీడాకారులు పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఏజాజ్ బాబా నాయకులు నర్సింలు శేఖర్ రెడ్డి మాణిక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి మట్టితో సింగరేణి భూమి ఖబ్జా..?





- యదేచ్ఛగా మట్టి అక్రమ రవాణా
- చోద్యం చూస్తున్న నిఘా యంత్రాంగం
- అక్రమార్కులకు సహకరిస్తున్నది ఎవరు..?

రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 29 అక్షరం న్యూస్: ఆర్జీ-3 ఏరియా ఓసిపి -2 విస్తరణ భూముల నుండి పరిసర గ్రామాలకు పెద్ద ఎత్తున మట్టి అక్రమ రవాణా జోరుగా సాగుతున్నా సింగరేణి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. మంథని - పెద్దపల్లి ప్రధాన రహదారిపై మట్టి అక్రమ రవాణా జోరుగా సాగుతున్న ఇటు రెవెన్యూ యంత్రాంగం గానీ, అటు సింగరేణి అధికార యంత్రంగాని ఏమాత్రం పట్టింపు కనపరచడం లేదని ఆరోపణ వెల్లువెత్తుతున్నాయి. సింగరేణి సంస్థ పరిధిలోని మట్టిని కొంతమంది అక్రమ రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఆదివారం, పండుగ సెలువులను అసరగా చేసుకున్న కొంతమంది సింగరేణి భూముల నుండి మట్టిని అక్రమార్కులు యథేచ్ఛగా దోచేస్తున్న, సింగరేణి అధికారులు ప్రేక్షకు పాత్ర పోషించడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మట్టి అక్రమ అక్రమ రవాణా చేస్తున్న వారికి సింగరేణి కలర్స్ సహకరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై సింగరేణి ఉన్నతాధికారులు, వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సదర్ జమాత్ ఉల్మాయే హింద్ సయ్యద్ అజ్హర్ మదనికి స్వాగతం పలికిన మాజీ చైర్మన్





సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 29 / అక్షరం న్యూస్
నాయబ్ సదర్ జమాత్ ఉల్మాయే హింద్ హజ్రత్ మౌలానా సయ్యద్ అసద్ మదని కుమారుడు ఆదివారము తెల్లవారుజామున హైదరాబాద్ నుండి హద్నూర్ వెళ్తున్న సమయంలో సయ్యద్ అజ్హర్ మదని రంజోల్ మదర్సను సందర్శించిన ఈ సందర్భంగా టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాసిత్ ముబీన్ ఆఫీస్ సబ్ మదర్సా పెద్దలు మత గురువులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజల భద్రతలో భాగంగా ఎలాంటి సంఘటన జరిగిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకునేలా క్యూ ఆర్ టి టీమ్ ల ఏర్పాటు





జ్యోతి నగర్ ఎన్ టి పి సి డిసెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి కి ఎంపిక కాబడిన నూతన ఆర్ముడు కానిస్టేబుల్స్ లకు రామగుండం కమిషనరేట్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఆదివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్ ఐజి హాజరై సిబ్బంది యొక్క స్కాడ్ డ్రిల్, పరేడ్, మాబ్ ఆపరేషన్ డ్రిల్, స్పెషల్ పార్టీ విధులు, కుంబింగ్ విధులు మరియు వివిధ బందోబస్తులలో రోప్ పార్టీ విధులు మరియు వారు చేయవలసిన విధులు, చేయకూడని విధుల గురించి, అత్యవసర పరిస్థితులలో పోలీస్ యంత్రాంగం తీసుకోవాల్సిన చర్యలను గురించి పలు సూచనలు సిబ్బంది కి సీపీ ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ... కమీషనరేట్ పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత ప్రధాన లక్ష్యం గా విధులు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. శాంతి భద్రతల సంరక్షణకు, అత్యవసర పరిస్థితి లలో అనుగుణంగా %ు=ు%, స్పెషల్ పార్టీ సిబ్బంది కి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. బలగాలను విస్తృతంగా వినియోగించి లా%డ%ఆర్డర్ నిర్వహించడంలో, ఏదైనా నిరసనలకు వెంటనే స్పందించడంలో, మరియు ఈ కీలక సమయంలో పౌరుల భద్రతను నిర్ధారించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. కమీషనరేట్ లో ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు సంభవిస్తే వెంటనే స్పందించేందుకు ఈ బృందాలు వ్యూహాత్మకంగా నివారించడానికి విధులు నిర్వహిస్తాయన్నారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు ఏ ఆర్ ఏసీపీ సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, సంపత్, ఆర్ ఎస్ ఐ లు పాల్గొన్నారు.

## చోరీ కేసులో నిందితులఅరెస్టు: రిమాండ్‌కు తరలింపు

ఎల్లారెడ్డి పట్టణ ఎస్ ఐ : బొజ్జ మహేష్




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 29/అక్షరంన్యూస్:చోరీ కేసులో ఇద్దరు నింది తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిం చినట్లు ఎల్లారెడ్డి ఎస్ ఐ బొజ్జ మహేష్ తె లిపారు ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మండల కేంద్రానికిచెందిన మొహ మ్మద్ ఆబిద్ హుస్సేన్ ఈనెల19న కుటుం బసభ్యులతో కలిసి ఇంటికి తాళంవేసిహైద రాబాద్ లోని తమ బంధువుల ఇంటికి వె ళ్ళాడు20వ తేదీతన ఏటీఎంనుండి డబ్బు డ్రా అయినట్లు అతని ఫోన్ కు మెసేజ్ వ చ్చింది కంగారుపడ్డ ఆయన వెంటనే తన ఇంటికి వచ్చిచూడగా ఎవరో గుర్తు తెలియ నివ్యక్తులుఇంటితలుపులు బద్దలుకొట్టి ఇం ట్లోకి ప్రవేశించి బీరువాలోంచి కొంత నగదు తోపాటుఏటీఎంకార్డును దొంగలించారని గ్ర హించాడు వెంటనే ఆయనఎల్లారెడ్డి పోలీ స్ స్టేషన్ లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు ద ర్యాప్తు ప్రారంభించారు దర్యాప్తులో భాగం గా దొంగతనానికి పాల్పడిన ఇద్దరువ్యక్తుల ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు వారిలో ఒకరు గతంలో పలు దొంగతనాల తో పాటు హత్య కేసులోనిందితుడిగాఉన్న మెదక్ జిల్లాకు చెందిన మాచబోయినమ హేష్ నాగిరెడ్డి పేట్ మండలంలోని లొంకల పల్లి గ్రామానికి చెందిన దుర్గయ్యను విచా రించగా చేసిన నేరాన్ని వారు ఒప్పుకోవడం తోఎల్లారెడ్డి కోర్టులోవారినిహాజరుపరిచారు న్యాయమూర్తి ఇద్దరు నిందితులకురిమాం డ్ విధించగా పోలీసులు వారిని జైలుకు త రలించారు

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 29/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన గుంటిగారి సురేందర్ దారం కృష్ణ మూర్తి మాలి అశోక్ కు చెందిన సెల్ ఫోన్ లు చోరీ కాగా బాధితులు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఈ మేరకు పో లీసులుకేసునమోదు చేసుకుని సిఈఐఆర్ పోర్టల్ నుఉపయోగించి సెల్ ఫోన్ లను గు ర్తించి స్వాధీనంచేసుకున్నారు అట్టి సెల్ ఫో న్ లను ఎస్సైబొజ్జ మహేష్ ఆదివారంపోలీ స్ స్టేషన్ లో బాధితులకు అందజేశారు

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులు



హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 29(అక్షరం న్యూస్):
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు యూత్ కాంగ్రెస్ నాయకులు ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి, కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి అత్యంత బాధాకరమని, దేశంలో నూతన ఆర్థిక సంస్కరణ చేపట్టిన వ్యక్తిగా మన్మోహన్ సింగ్ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. పదేళ్లపాటు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పోగుల శ్రీకాంత్, చిట్కూరి అనిల్, బొల్లంపల్లి రమేష్, కొత్తగట్టు సతీష్, మ్యాక రాజు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కరీంనగర్, డిసెంబర్ 29 (అక్షరం న్యూస్ )
కరీంనగర్‌లోని గౌతమి హైస్కూల్ తెలుగు మీడియం 2003 - 04విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం నగరంలోని భగత్‌నగర్‌లోని రీల్స్ రిగాయిస్ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినయ్‌రావు, ప్రమోద్,హర్షిత, మానస, స్వాతి, స్రవంతి, అనూప్, ఆశ్వత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమె ఎన్టీఆర్‌కు పట్టిన దరిద్రం..

### లక్ష్మీపార్వతిపై రాజేంద్రప్రసాద్ కామెంట్స్



తెలుగు సినీ నటుల్లో చాలామంది ప్రముఖులకు రాజకీయాలతో సంబంధం ఉన్నది. సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ కూడా రాజకీయాలతో సంబంధం కలిగి ఉన్నారు. అయితే ఆయన ఎక్కడా పెద్దగా రాజకీయాల గురించి మాట్లాడరు. ఎన్టీఆర్ హయాంలో ఆయనకు మద్దతుగా ప్రచారం చేశారు. కానీ ఆ తర్వాత పెద్దగా రాజకీయ అంశాలను పట్టించుకోలేదు. అయితే ఆయన చంద్రబాబు నాయుడుకు, తెలుగుదేశం పార్టీకి మద్దతుదారనే విషయం సన్నిహితులు అందరికీ తెలుసు.

ఇక విషయానికి వస్తే.. ఎప్పుడో కానీ రాజకీయాల గురించి మాట్లాడని రాజేంద్ర ప్రసాద్ తాజాగా ఒక యూట్యూబ్ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజకీయాల గురించి విస్తృతంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌పై తన అభిమానాన్ని చాటుకున్నారు. అయితే లక్ష్మీ పార్వతిపై తీవ్ర విమర్శలు చేశారు. ఆమె పేరును ప్రస్తావించకుండానే ఆమెను ఒక దరిద్రం అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఆ దరిద్రం వల్లే ఎన్టీఆర్ తమ అందరికీ దూరమయ్యారని, ఆమె ప్లాన్ చేసుకుని వచ్చి మరీ ఎన్టీఆర్‌ను నాశనం చేశారని రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. చంద్రబాబును విమర్శించేందుకు ప్రత్యర్థి పార్టీల నేతలకు అస్త్రంగా మారిన వైశ్రాయ్ హోటల్ ఎపిసోడ్ గురించి కూడా ఆయన ఇంటర్వ్యూలో మాట్లాడారు. పెద్దాయన (ఎన్టీఆర్) చనిపోయినపుడు ఆయన పిల్లల కంటే తానే ఎక్కువగా ఏడ్చానని చెప్పారు.అప్పటి వీడియో చూస్తే తాను ఆయన భౌతికకాయం మీద పడి ఏడ్చిన దృశ్యాలు కనిపిస్తాయని అన్నారు. ఎందుకు అలా ఏడ్చాను అనేది ఇవాళ మొదటిసారి చెబుతున్నానం టూ చెప్పడం మొదలుపెట్టారు. 'నా దృష్టిలో రామారావు ఒక దేవుడు. దేవుడంటే ఎలా ఉంటాడో చూపించి, దేవుడిగా ఉన్న వ్యక్తే ఎన్టీ రామారావు. కానీ ఒక దశలో ఆయనకు ఒక దరిద్రం పట్టింది. ఆయన జీవితంలోకి ఆ దరిద్రం వచ్చిన తర్వాతే అంతా మారిపోయింది' అన్నారు.'నాడు ఆవిడ ఓవరాక్షన్ భరించలేని స్థాయికి చేరుకుంది. ఆ స్థితిలో అందరూ కలిసి ఆ సమస్య నుంచి బయటపడింది నారా చంద్రబాబు నాయుడి వల్లనే. ఆయన నాయకత్వంలో వీళ్లందరూ బయటికి వచ్చారు. వాళ్లు బయటపడటంతో పాటు తెలుగు దేశం పార్టీని బతికించుకున్నారు. నేను ఆవిడ గురించి మర్యాద లేకుండా మాట్లాడుతున్నాను అనుకోవచ్చు. నిజానికి ఆవిడ మీద నాకు మర్యాద లేదు. ఉండాల్సిన అవసరం కూడా లేదు' అని రాజేంద్రప్రసాద్ అన్నారు.ఆమె ప్లాన్ చేసుకుని వచ్చి పెద్దాయన జీవితంలోకి దూరిందని, ఆయనను తమకు లేకుండా చేసిందని రాజేంద్రప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ దరిద్రం పేరును ప్రస్తావించడం కూడా తనకు ఇష్టం లేదని చెప్పారు. అప్పటి ఎన్నికల కవరేజీని చూస్తే ఆమెపై ఒంటి కాలిమీద లేచిన ముఖ్యమైన వ్యక్తుల్లో తాను ముందుంటానని అన్నారు.




## 'పుష్ప 2' ప్రీమియర్ రోజు థియేటర్ నిర్వహణను మైత్రీ మూవీస్ తీసుకుంది : సంధ్య యాజమాన్యం

పుష్ప 2 ది రూల్ విడుదల సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్ (%ఝుఅసష్ట్రమ్ఘ ఎష్ట్రమ్ఘ్తీవ ళ్ఘుఎజూవసవ%) వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో థియేటర్ యాజమాన్యానికి పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ అనే మృతిచెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పోందుతున్నాడు. దీంతో ఈ ఘటనకు సంబంధించి సంధ్య థియేటర్ యాజమాన్యం భద్రతలోపం వలనే ఈ ఘటన జరిగినట్లు నోటీసులు పంపారు.

తాజాగా ఈ నోటీసులకు సంబంధించి థియేటర్ యాజమాన్యం సమాధానం వెల్లడించింది. డిసెంబర్ 04న పుష్ప 2 బెనిఫిట్ షోలో 80 మంది థియేటర్ సిబ్బంది విధుల్లో పాల్గోన్నట్లు యాజమాన్యం తెలిపింది. అంతేగాకుండా.. డిసెంబర్ 04, 05న థియేటర్ నిర్వహణను మైత్రీ మూవీ మేకర్స్ (%వీవ్ష్ట్రతీఱ వీశీఙఱవ మీఘఎవతీం%) తీసుకున్నట్లు సంధ్య యాజమాన్యం వెల్లడించింది. అగ్ర హీరోల సినిమాల విడుదలకు గతంలోను ఈ థియేటర్‌కు నటులు వచ్చినట్లు.. వాళ్లు వచ్చిన కూడా పార్కింగ్ ఇబ్బంది రాకుండా కార్లు, బైక్‌లకు ప్రత్యేక పార్కింగ్ ఉందని వెల్లడించింది. గతంలో ఇలాంటి ఘటనలు ఎప్పుడూ జరగలేదని ఇది దురదృష్టకరం అని వెల్లడించింది. ఈ సందర్భంగా 6 పేజీల లేఖను సంధ్య థియేటర్ యాజమాన్యం న్యాయవాదులతో పోలీసులకు అందజేసింది.


# చిత్రోదయం

## సినీ తారల కళ్యాణ వైభోగమే..!

### 2024 వెడ్డింగ్ బెల్స్..

2024 వెడ్డింగ్ బెల్స్.. వృత్తిపరమైన కమిట్‌మెంట్స్‌తో బిజీగా ఉన్న తారలు ప్రతీసారిలాగే ఈ ఏడాది పెళ్లి పీటలెక్కారు. 2024లో (2024 %ఔవసుఱఅస్త్రం%) చాలా మంది సెలబ్రిటీలు వైవాహిక బంధంలోకి అడుగుపెట్టికొత్త జీవితాన్ని ప్రారంభించారు. తెలుగు, హిందీ,తమిళ చలన చిత్ర పరిశ్రమల నుంచి పలువురు సెలబ్రిటీలు ఏడడుగులు వేశారు. కీర్తిసురేశ్, కిరణ్ అబ్బవరం, రహస్యగోరక్, మేఘా ఆకాశ్, రకుల్ ప్రీత్ సింగ్, వరలక్ష్మి శరత్‌కుమార్, నాగచైతన్య–శోభితా ధూళిపాళ, సిద్దార్థ్–అదితీ రావు హైదరీ, తాప్సీ పన్ను, సోనాక్షి సిన్హా ఉన్నారు. ఈ సినీ తారల ఇంట వెడ్డింగ్ బెల్స్‌పై ఓ లుక్కేస్తే..





**కీర్తిసురేశ్-ఆంథోనీ తటిల్ :**

మహానటి సినిమాతో తెలుగుతోపాటు జాతీయ స్థాయిలో అభిమానులను సొంతం చేసుకుంది కీర్తిసురేశ్. వృత్తిపరంగా తీరిక లేకుండా ఉన్న ఈ భామ మొత్తానికి ఈ ఏడాదిబ్యాచిలర్ లైఫ్‌కు బైబై చెప్పింది. కీర్తిసురేశ్ దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్త ఆంథోనీతో ఏడడుగులు వేసింది. డిసెంబర్ 12న గోవాలో హిందూ, క్రిస్టియన్ సంప్రదాయ పద్దతుల్లో వీరి వివాహం ఘనంగా జరిగింది.

**కిరణ్ అబ్బవరం-రహస్య గోరక్ :**

రాజావారు రాణివారు సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమయ్యాడు కిరణ్ అబ్బవరం. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన రహస్య గోరక్‌తో ప్రేమలో పడ్డాడు. ఈ ఇద్దరూఆగస్టులో కర్ణాటలోకి కూర్గ్‌లో ఏర్పాటు చేసిన వేడుకలో కుటుంబసభ్యులు, సన్నిహితుల సమక్షంలో వివాహ బంధంతో ఒక్కటయ్యారు.

**మేఘా ఆకాశ్-సాయి విష్ణు :**

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అవసరం లేని భామ మేఘా ఆకాశ్. ఆరేండ్లుగా తన ప్రియుడు సాయివిష్ణుతో ప్రేమలో ఉన్న మేఘా ఆకాశ్ పెళ్లిచేసుకున్నారు.సెప్టెంబర్ 15న చెన్నైలో నిర్వహించిన వివాహ వేడుకలో మేఘా ఆకాశ్ మెడలో మూడు ముళ్లు వేశాడు సాయి విష్ణు.

**వరలక్ష్మి శరత్‌కుమార్-నికోలై సచ్‌దేవ్ :**

క్యారెక్టర్ ఆర్టిస్టుగా, హీరోయిన్‌గా తెలుగు, తమిళ భాషల్లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ అమ్మడు ముంబైకి చెందిన తనస్నేహితుడు నికోలైసచ్‌దేవ్‌తో జులై3 ఏడడుగులు వేసింది.

**తాప్సీ పన్ను-మథియాస్ బో:**

తెలుగులో అగ్రహీరోలతో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఢిల్లీ సుందరి తాప్సీ పన్ను. ఈ బ్యూటీ తన చిరకాల స్నేహితుడు, డానిష్ బ్యాడ్మింటన్ ప్లేయర్ మథియాస్‌బోను పెళ్లి చేసుకుంది. మార్చి 23న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో వీరి వివాహం ఘనంగా జరిగింది.

**సోనాక్షి సిన్హా-జహీరో ఇక్బాల్ :**

బాలీవుడ్ నటి సోనాక్షిసిన్హా–జహీర్ ఇక్బాల్ ముంబైలో జరిగిన వేడుకలో జూన్ 23న వివాహ బంధంతో ఒక్కటయ్యారు.ఈ కపుల్ ఏడేండ్లకుపైగా సహజీవనం తర్వాతముంబైలో జరిగిన వేడుకతో కొత్త జీవితంలోకి అడుగుపెట్టారు.

### రెండో వివాహం..

**నాగచైతన్య-శోభితా ధూళిపాళ:**

2022లో తొలిసారిగా ఒకరినొకరు కలుసుకున్నారు టాలీవుడ్ నటుడు అక్కినేని నాగచైతన్య–శోభితా ధూళిపాల. కొంతకాలంగా ప్రేమలో ఉన్న ఈ ఇద్దరు డిసెంబర్‌లో హైదరాబాద్‌లో జరిగిన వివాహ వేడుకలో అక్కినేని నాగార్జున కుటుంబసభ్యులు, సన్నిహితుల సమక్షంలో వివాహబంధంతో ఒక్కటయ్యారు. నాగచైతన్య గతంలో సమంతతో విడాకులు తీసుకోగా.. ఇది రెండో వివాహం.

**సిద్ధార్థ్-అదితీ రావు హైదరీ :**

తెలుగు ప్రేక్షకులకు సుపరిచితులు సిద్దార్థ్, అదితీ రావు హైదరీ. చాలా కాలంగా ప్రేమలో మునిగితేలుతున్న ఈ సెలబ్రిటీలు తెలంగాణ శ్రీరంగాపూర్‌లోని 400 ఏండ్ల పురాతన శ్రీరంగనాయక స్వామి ఆలయంలో సెప్టెంబర 16న పెళ్లి చేసుకున్నారు. వీరిద్దరికీ ఇది రెండో వివాహం.

**క్రిష్ జాగర్లమూడి :**

టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ ప్రీతి చల్లాను నవంబర్‌లో పెండ్లి చేసుకున్నాడు.మొదటి భార్య కూడా డాక్టర్ కాగా క్రిష్ ఆమెకు విడాకులిచ్చిన విషయం తెలిసిందే. క్రిష్‌కు ఇది రెండో పెండ్లి.

## ఈ ఏడాది తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సినిమాలు ఇవే..!

ఒకప్పుడు తెలంగాణ యాస, భాష అంటే సినిమాల్లో కూడా చిన్నచూపు ఉండేది. కానీ కొద్దిరోజులుగా తెలుగు చిత్ర పరిశ్రమలో తెలంగాణ నేపథ్యంలో సినిమాలు రావడం ఎక్కువయ్యాయి. అలా 2024లోనూ తెలంగాణ నేపథ్యంతో టాలీవుడ్‌లో చాలా సినిమాలు ప్రేక్షకులను పలకరించాయి.

వీటిలో కొన్ని సినిమాలు అంచనాలు అందుకోవడంలో విఫలమైనప్పటికీ.. మరికొన్ని సినిమాలు బ్లాక్‌బస్టర్స్‌గా నిలిచి అందర్నీ ఆశ్చర్యపరిచాయి.

2024లో తెలంగాణ యాసలో తెరపైకి వచ్చిన చెప్పుకోదగ్గ సినిమాలను నిశితంగా పరిశీలిస్తే స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డ నటించిన టిల్లు స్క్వేర్ 100 కోట్ల క్లబ్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. అలాగే హైదరాబాద్ సంస్థానంలో 1940 లో జరిగిన అరాచకాల మీద వచ్చిన రజాకార్ సినిమా కూడా మొదటి షో నుంచే మంచి టాక్‌తో కలెక్షన్లను రాబట్టింది. తెలంగాణ పెళ్లి నేపథ్యంలో వచ్చిన లగ్గం సినిమా కూడా థియేటర్‌లో డీసెంట్‌గా హిట్‌గా నిలిచి ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా నిలిచింది.





డిఫరెంట్ స్టైల్ ప్రమోషన్స్‌తో ప్రజల్లోకి వచ్చిన పొట్టేలు ఫర్వాలేదని అనిపించింది. జితేందర్ రెడ్డి, ఉరుకు పటేల, లైన్ మాన్, ప్రవీణ్ %ఖూూ% , కల్లు కాంపౌండ్, పైలం పిలగా, షరతులు వర్తిస్తాయి, గొర్రెపురాణం, బహిర్భూమి , కేసీఆర్ (కేశవ చంద్ర రమావత్).. ఇలా వైవిధ్య భరితమైన సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన ఫలితాలు అందుకోలేకపోయాయి. ఇన్ని సినిమాలు తెలంగాణ నేపథ్యంలో వచ్చిన కథ, కథనాలు, రొటీన్‌గా ఉండటం, మేకింగ్ నాసిరకంగా ఉండటం, నిర్మాణ విలువలు లేకపోవడంతో చాలా సినిమాలు చతికిలపడ్డాయి.

థియేటర్‌లోనే కాకుండా ఓటీటీల్లోనూ తెలంగాణ నేపథ్యంలో వస్తున్న సినిమాలకు మంచి ఆదరణ లభిస్తోంది. ప్రముఖ సింగర్ సునీత కొడుకు హీరోగా, దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు సమర్పణలో వచ్చిన సర్కారు నౌకరి ఓటీటీ ప్రేక్షకుల మన్ననలు పొందింది. అలాగే థియేటర్‌లో హిట్ టాక్ సంపాదించుకుని ఓటీటీలోకి వచ్చిన లగ్గం సినిమా ఆహా, అమెజాన్ ప్రైమ్ వీడియోస్‌లో అలరించింది. ఈ సినిమా తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో సూపర్ హిట్‌గా నిలిచింది.

## రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చిన దిల్ రాజు

మెగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం వచ్చేసింది. 'గేమ్ ఛేంజర్ ట్రైలర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు నిర్మాత దిల్ రాజు గుడ్ న్యూస్ చెప్పాడు. ఈ మూవీ ట్రైలర్‌ను న్యూ ఇయర్ కానుకగా.. జనవరి 01న విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా బృందావన కాలనీలోని వజ్రా మైదానంలో 256 అడుగుల రామ్‌చరణ్ భారీ కటౌట్ ఏర్పాటు చేశారు అభిమానులు. అయితే ఈ కటౌట్ లాంఛ్ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చాడు దిల్ రాజు. ఈ సందర్భంగానే మూవీ ట్రైలర్ జనవరి 01న రాబోతుంది వెయిట్ చేయండి అంటూ చెప్పుకోచ్చాడు.గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియార అద్వానీ కథానాయికగా నటిస్తుండగా.. సునీల్, ఎస్ జే సూర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు పాటలను విడుదల చేయగా.. సూపర్ రెస్పాన్స్‌తో దూసుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే ట్రైలర్ కోసం వెయిట్ చేస్తున్నారు అభిమానులు.






## ప్రొ కబడ్డీ 2024 ఫైనల్ విజేత హర్యానా స్టీలర్స్

ప్రొ కబడ్డీ 2024 ఫైనల్స్‌లో హర్యానా స్టీలర్స్ విజయం సాధించింది. ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్ ఫైనల్ మ్యాచ్‌లో పాట్నా పైరేట్స్‌పై హర్యానా జట్టు సునాయాసంగా గెలుపొందింది. ఫైనల్ మ్యాచ్‌లో హర్యానా స్టీలర్స్ 32-23తో విజయం సాధించింది. తొలిసారిగా హర్యానా జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. మూడుసార్లు చాంపియన్‌గా ఉన్న పాట్నా పైరేట్స్ రికార్డుతో నాలుగోసారి టైటిల్ సాధించాలని అనుకుంది.. కానీ పాట్నా కల నెరవేరకపోవడంతో ఆ జట్టు క్రీడాకారులు నైరాశ్యంలో ఉన్నారు. చివరి మ్యాచ్‌లో శివమ్ పటారే హర్యానా తరఫున అత్యధికంగా 9 పాయింట్లు సాధించాడు. ఇదికాకుండా 7 పాయింట్లను మహ్మద్రెజా షాద్లు సాధించాడు. అలాగే, పాట్నా పైరేట్స్ తరఫున గురుదీప్‌కు 6 పాయింట్లు వచ్చాయి. రెస్ట్ దేవాంక్, అయాన్‌ల ఆశలు నెరవేరలేదు.హర్యానా స్టీలర్స్ డిఫెన్స్, రైడింగ్ రెండింటిలోనూ పాయింట్లు సాధించింది. కాగా పాట్నా పైరేట్స్ జట్టు కూడా చివరి వరకు గట్టి పోటీని ఇచ్చింది. డిఫెన్స్‌లో కూడా వారు ప్రతిభ కనబరిచారు. రెండు జట్ల రైడర్లు రాణించలేకపోయిన డిఫెండర్లు రాణించారు. దీంతో రెండు జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. అయితే ఆట మొదలైన 10 నిమిషాల్లో హర్యానా జట్టు 2 పాయింట్లతో అధిక్యతను కనబరిచింది. అయితే, దీని తర్వాత అయాన్ మల్టీపాయింట్ తీసుకురావడం ద్వారా పాట్నా మళ్లీ తిరిగి పుంజుకుంది. రెండు జట్ల మధ్య పోటీ ఉత్కంఠంగా మారింది. మ్యాచ్ ముగియడానికి 5 నిమిషాల కంటే తక్కువ సమయం ఉండగానే, హర్యానా ఆధిక్యం కనబరిచి 8 పాయింట్లు ఉండటంతో చివరకు మ్యాచ్‌లో విజయం సాధించారు.

## కపిల్ దేవ్ రికార్డ్ చిత్తు చేసిన బుమ్రా.. మరో ఘనత కూడా..



ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్టు మ్యాచ్‌లో భారత క్రికెట్ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా (%ఙ్ఖుంజూతీఱ దీబఎతీఖుష్ట్ర%) సరికొత్త ఘనత సాధించాడు. టెస్టు క్రికెట్‌లో 200 వికెట్లు పూర్తి చేసిన బుమ్రా, అత్యంత వేగంగా 200 వికెట్లు తీసిన భారత ఫాస్ట్ బౌలర్‌గా నిలిచాడు. బుమ్రా కేవలం 49 టెస్టుల్లోనే ఈ ఘనత సాధించాడు. గతంలో ఈ రికార్డు 50 టెస్టు మ్యాచ్‌ల్లో ఈ ఘనత సాధించిన గొప్ప బౌలర్ కపిల్ దేవ్ పేరిట ఉంది. బుమ్రా సాధించిన ఈ విజయం భారత క్రికెట్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న ఈ నాలుగో మ్యాచ్‌లో బుమ్రా 3 వికెట్లు తీశాడు.

### ఆస్ట్రేలియాపై ప్రదర్శన

ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఈ టెస్టు మ్యాచ్‌లో బుమ్రా తన అదిరిపోయే బౌలింగ్‌తో ప్రత్యర్థి ఆటగాళ్లను ఇబ్బందుల్లో పడేశాడు. ఈ క్రమంలో మ్యాచ్ ప్రారంభ సెషన్‌లోనే రెండు కీలకమైన వికెట్లు పడగొట్టి టీమ్ ఇండియాను పటిష్టమైన స్థితిలో నిలిపాడు. బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా ట్రావిస్ హెడ్ వికెట్ తీసిన వెంటనే, ఇది ఆయన టెస్ట్ కెరీర్‌లో 200వ వికెట్ తీయగా, టెస్ట్ క్రికెట్ చరిత్రలో తక్కువ సగటుతో 200 వికెట్లు తీసిన మొదటి బౌలర్‌గా కూడా బుమ్రా నిలిచాడు.

### ఈ రికార్డులు కూడా..

మ్యాచ్‌ల పరంగా 200 వికెట్లు తీసిన జస్ప్రీత్ బుమ్రా భారతదేశం తరఫున రెండో ఫాస్టెస్ట్ బౌలర్ అని చెప్పవచ్చు. కానీ బాల్ పరంగా ఆయనకు ఏ భారతీయ బౌలర్ సాటి రాడని చెప్పవచ్చు. ఎందుకంటే అతి తక్కువ బంతుల్లోనే 200 వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు. 8484వ బంతికి బుమ్రా తన 200వ టెస్టు వికెట్‌ని సాధించాడు. మహ్మద్ షమీ 9896వ బంతికి 200వ వికెట్ తీసుకున్నాడు. అంతేకాదు బుమ్రా తన 200వ టెస్ట్ వికెట్ తీసుకున్నప్పుడు, ఆయన బౌలింగ్ సగటు 19.56 మాత్రమే కావడం విశేషం. ఈ విషయంలో టెస్టు క్రికెట్‌లో 200 వికెట్లు పూర్తి చేసినప్పుడు ఈ బౌలింగ్ సగటు 20.34గా ఉన్న జయోల్ గార్నర్ రికార్డును బుమ్రా బద్దలు కొట్టాడు.

**టెస్టుల్లో అత్యల్ప సగటుతో 200 వికెట్లు పూర్తి చేసిన బౌలర్లు**

జస్ప్రీత్ బుమ్రా - 19.56 సగటు
జాయోల్ గార్నర్ - 20.34 సగటు
షాన్ పొల్లాక్ - 20.39 సగటు
వకార్ యూనిస్ - 20.61 సగటు

**ప్రపంచవ్యాప్తంగా అతి తక్కువ బంతుల్లో 200 టెస్టు వికెట్లు తీసిన ఆటగాళ్లు**

వకార్ యూనిస్ - 7725 డేల్ స్టెయిన్ - 7848 కగిసో రబడ - 8154 జస్ప్రీత్ బుమ్రా - 8484 మాల్కం మార్షల్ - 9234.

# నిలువరించారు.. నిలుస్తారా?

- భారత ఎదుట భారీ లక్ష్యం
- రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ 228/9
- కంగారూల ఆధిక్యం 333
- మెరిసిన బుమ్రా, సిరాజ్



మెల్‌బోర్న్: జస్ప్రీత్ బుమ్రా వర్సెస్ ఆస్ట్రేలియాగా సాగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ)లో భారత పేసర్ మరోసారి అద్భుత స్పెల్‌తో మ్యాజిక్ చేయడంతో బాక్సింగ్ డే టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో కంగారూలు తోకముడిచారు. బుమ్రా (4/56) మరోసారి విజృంభించగా మహ్మద్ సిరాజ్ (3/66) కూడా అతడికి అండగా నిలవడంతో రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 228/9 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆ జట్టు ఆధిక్యం 333 పరుగులుగా ఉంది. టాపార్డర్, మిడిలార్డర్ పనిపట్టిన బౌలర్లు.. ఆఖరి వరుస బ్యాటర్లు నాథన్ లియాన్ (54 బంతుల్లో 41 నాటౌట్, 5 ఫోర్లు), స్కాట్ బొలాండ్ (65 బంతుల్లో 10 నాటౌట్, 1 ఫోర్) వికెట్ తీయలేక చతికిలపడ్డారు. ఈ ఇద్దరూ పదో వికెట్‌కు అజేయంగా 55 పరుగులు జోడించి ఆసీస్ ఆధిక్యాన్ని 330 పరుగుల మార్కును దాటించారు. ఆట ఆఖరిరోజైన సోమవారం ఈ ఇద్దరినీ త్వరగా ఔట్ చేసి ఛేదనను భారత్ ఏ మేరకు విజయవంతం చేయగలుగుతుందనేది ఆసక్తికరం. 2021లో ఇదే కంగారూలతో ప్రఖ్యాత గబ్బా వేదికగా జరిగిన చివరి టెస్టులో 329 పరుగులను ఛేదించి సిరీస్‌ను దక్కించుకున్న భారత్.. ఆ మ్యాజిక్‌ను రీక్రియేట్ చేస్తే మెల్‌బోర్న్ మన సొంతమవడం పక్కా! కానీ నాలుగో రోజు ఆటలో బంతి శరీరం మీదకు దూసుకురావడం, పిచ్‌పై అస్థిరమైన బౌన్స్‌తో చివరి రోజు ఆసీస్ పేస్ దళం నుంచి భారత బ్యాటర్లకు తిప్పలు తప్పకపోవచ్చు.

మరో మ్యాచ్ మిగిలున్న బీజీటీలో బుమ్రా బౌలింగ్ గణాంకాలివి. అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో బుమ్రా దరిదాపుల్లో కూడా (17 వికెట్లతో కమిన్స్ రెండో స్థానం) ఏ బౌలర్ లేడు. సిరీస్ ఆరంభం నుంచి కంగారూలను ముప్పు తిప్పలు పెడుతున్న ఈ పేసు గుర్రం.. రెండో ఇన్నింగ్స్‌లోనూ హడలెత్తించాడు. నాలుగో రోజు ఆటలో ఓవర్ నైట్ స్కోరు 358/9కు మరో 11 పరుగులు జోడించి (369) భారత్ ఆలౌట్ అవగా తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్‌కు 105 రన్స్ ఆధిక్యం దక్కింది. మూడో రోజు సెంచరీ హీరో నితీశ్ రెడ్డి (114)ని లియాన్ ఔట్ చేసి భారత ఇన్నింగ్స్‌కు తెరదించాడు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన ఆసీస్ ఏడో ఓవర్లోనే తొలి వికెట్ కోల్పోయింది. తొలి ఇన్నింగ్స్‌లో మెరుపులు మెరిపించిన ఓపెనర్ సామ్ కొన్‌స్టాస్ (8)ను బుమ్రా ఈసారి ఎక్కువసేపు క్రీజులో నిలువనీయలేదు. బుమ్రా వేసిన బంతిని డిఫెన్స్ ఆడబోయిన కొన్‌స్టాస్.. అది కాస్తా మిస్ అవడంతో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. కొద్దిసేపు విసిగించిన ఉస్మాన్ ఖవాజా (21)ను సిరాజ్ బౌల్డ్ చేశాడు. లంచ్ తర్వాత ఫస్ట్ ఇన్నింగ్స్ సెంచరీ హీరో స్టీవ్ స్మిత్ (13) సైతం సిరాజ్ బౌలింగ్‌లోనే పంత్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ తర్వాత వరుస ఓవర్లో బుమ్రా ఆసీస్ మిడిలార్డర్ పనిపట్టాడు. 34వ ఓవర్ రెండో బంతికి ప్రమాదకర హెడ్ (1)ను వెనక్కిపంపిన అతడు.. ఆరో బంతికి మిచెల్ మార్ష్ (0)నూ ఔట్ చేశాడు. అదే ఊపులో తన తర్వాతి ఓవర్లో అలెక్స్ కేరీ (2)నూ బౌల్డ్ చేయడంతో ఆసీస్ 91/6తో నిలిచింది.

### ఆదుకున్న లబూషేన్, కమిన్స్

భారత బౌలర్ల జోరుతో ఆసీస్ 150 పరుగుల లోపే ఆలౌట్ అవుతుందని భావించినా లబూషేన్ (139 బంతుల్లో 70, 3 ఫోర్లు) మరో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ పాట్ కమిన్స్ (41) అండగా అతడు భారత బౌలర్లను విసిగించాడు. సుమారు 20 ఓవర్ల పాటు వికెట్‌ను కాపాడుకున్న ఈ ద్వయం ఏడో వికెట్‌కు విలువైన 57 పరుగులు జోడించింది. ఈ క్రమంలో వీరిద్దరూ ఇచ్చిన క్యాచ్‌లను గల్లీలో యశస్వీ జైస్వాల్ వదిలేయడం భారత్‌ను దెబ్బకొట్టింది.

### పట్టు విడిచారు..

ప్రధాన బ్యాటర్లందరినీ త్వరగానే వెనక్కిపంపిన భారత బౌలర్లు ఆఖర్లో పట్టు విడిచారు. లియాన్, బొలాండ్ క్రీజులోకి వచ్చేసరికి ఆసీస్ ఆధిక్యం 278 పరుగులు. కానీ ఈ ఇద్దరూ పట్టుదలతో ఆడి ఆతిథ్య జట్టు ఆధిక్యాన్ని మరింత పెంచారు. వీరిని ఔట్ చేసేందుకు రోహిత్.. బౌలర్లను మార్చినా అనవసర షాట్లకు పోకుండా ఈ ఇద్దరూ జాగ్రత్తపడ్డారు. కొత్తబంతి తీసుకున్నాక బుమ్రా బౌలింగ్‌లో లియాన్.. స్లిప్స్‌లో క్యాచ్ ఇచ్చినా అది నోబాల్‌గా తేలడంతో అతడు బతికిపోయాడు.

### బుమ్రా ఏ200

టెస్టులలో బుమ్రా మరో ఘనతను అందుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో హెడ్‌ను ఔట్ చేసిన తర్వాత అతడు టెస్టులలో 200 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. తన కెరీర్‌లో 44వ టెస్టు ఆడుతున్న బుమ్రా.. అంతర్జాతీయ టెస్టులలో కనీసం 200 వికెట్లు తీసి సగటు 20 కంటే తక్కువ కలిగిన బౌలర్లలో మొదటివాడుగా నిలిచాడు. విండీస్ దిగ్గజాలు మాల్కమ్ మార్షల్ (20.94), జోయల్ గార్నర్ (20.97) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. బంతులపరంగా చూస్తే వకార్ యూనిస్ (7,725), డేల్ స్టెయిన్ (7,848), రబాడా (8,154) తర్వాత బుమ్రా (8,484) నాలుగో స్థానంలో ఉన్నాడు. భారత్ తరఫున టెస్టులలో 200 వికెట్ల మైలురాయిని దాటినవారిలో బుమ్రా 12 బౌలర్ కాగా అత్యంత వేగంగా ఈ ఘనత సాధించినవారిలో అశ్విన్ (37 టెస్టులలో) తర్వాత జడేజా(44)తో రెండో స్థానంలో సమానంగా నిలిచాడు.

# గవాస్కర్ కాళ్లు మొక్కిన నితీష్‌రెడ్డి తండ్రి..

భారత యువ క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి ఆస్ట్రేలియా తో మెల్‌బోర్న్ టెస్టులో 8వ స్థానంలో వచ్చి అద్భుతమైన సెంచరీ చేయడంతో ఆయన తండ్రి ముత్యాల రెడ్డి ఎంతో ఎమోషనల్ అయ్యారు. మ్యాచ్ అనంతరం నితీష్ తండ్రి ముత్యాలరెడ్డి సునీల్ గవాస్కర్ కాళ్లు మొక్కారు. ఆ తర్వాత నితీష్ రెడ్డి సోదరి కూడా గవాస్కర్ పాదాలకు నమస్కరించారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

మెల్‌బోర్న్ టెస్టు మూడో రోజు ఆట ముగిసిన అనంతరం నితీష్ కుమార్ రెడ్డి కుటుంబం గవాస్కర్‌తో సమావేశమైంది. ఈ సమావేశంలో నితీష్ తండ్రి భావోద్వేగానికిలోనయ్యారు. గవాస్కర్ కనిపించగానే ఆయనను ఆలింగనం చేసుకోవడానికి ముందు కాళ్లపై పడ్డారు. మోకాళ్లపై కూర్చుని కాల్లు మొక్కారు. అదేవిధంగా తన కుమారుడిపై ప్రశంసలు కురిపించిన మాజీ ఆటగాళ్లు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో సునీల్ గవాస్కర్.. నితీష్ కుమార్ రెడ్డి గురించి, అతని బ్యాటింగ్ గురించి మాట్లాడారు. ఆతనో వజ్రమని కితాబిచ్చాడు. మెల్‌బోర్న్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 8వ స్థానంలో క్రీజులోకి వచ్చిన నితీష్ రెడ్డి.. 189 బంతులు ఎదుర్కొని 114 పరుగులు చేశాడు. దాంతో ఇన్నింగ్స్‌లో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. నితీష్ ఆటను టెస్టు చరిత్రలోనే అత్యుత్తమ ఇన్నింగ్స్‌గా క్రికెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.



తాజా ఇన్నింగ్స్‌తో భారత టెస్టు చరిత్రలో 8వ నంబర్ బ్యాట్స్‌మెన్‌గా బరిలో దిగి రెండో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నితీష్ నిలిచాడు. అంతకుముందు 2002లో వెస్టిండీస్‌పై అజయ్ రాత్రా అజేయంగా 115 పరుగులు చేశాడు. కాగా మెల్‌బోర్న్‌లో సాధించిన సెంచరీని నితీష్ కుమార్ రెడ్డి తన తండ్రికి అంకితమిచ్చాడు.

## జడేజాకు క్లాస్ పీకిన రోహిత్..

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ దాదాపుగా కామ్‌గా, కూల్‌గానే ఉంటాడు. జట్టు ఎంత ఒత్తిడిలో ఉన్నా, పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నా అతడు మాత్రం ప్రశాతంగా ఉంటూ తన పని తాను చేసుకుంటాడు. ఆటగాళ్లకు స్వేచ్ఛగా ఆడమంటూ ప్రోత్సహిస్తాడు. అయితే ఎవరైనా పదే పదే తప్పులు చేసినా, చెప్పిన మాట వినకపోయినా, గేమ్‌ను లైట్ తీసుకున్నా హిట్‌మ్యాన్ కోపం కట్టలు తెంచుకుంటుంది. తేడా వస్తే అతడు సీరియస్ అవుతాడు. అవతల ఉన్నది ఎవ్వరైనా సరే ఇచ్చిపడేస్తాడు. ఈసారి అతడి చేతిలో స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు మూడింది. జడ్డూకు గట్టిగా క్లాస్ పీకాడు హిట్‌మ్యాన్. అసలు ఏం జరిగింది? జడేజా చేసిన తప్పేంటి? అనేది ఇప్పుడు చూద్దాం..

**ఆసీస్ ఆటగాళ్లతో జడ్డూ..**

మెల్‌బోర్న్ సెకండ్ టెస్ట్ ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ సమయంలో జడేజాపై రోహిత్ ఫైర్ అయ్యాడు. అప్పటికే కంగారూలు మంచి పొజిషన్‌కు చేరుకున్నారు. ఆ టీమ్ ఆధిక్యం 300 పరుగులు దాటింది. క్రీజులో ఉన్న నాథన్ లియాన్ (41 నాటౌట్), స్కాట్ బోలాండ్ (10 నాటౌట్) కలసి ఆఖరి వికెట్‌కు 55 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. 9 మందిని ఔట్ చేసిన భారత బౌలర్లు.. ఈ ద్వయాన్ని మాత్రం విడదీయలేకపోయారు. దీంతో అటు ఆటగాళ్లలో ఇటు అభిమానుల్లో ఫ్రస్ట్రేషన్ పెరిగిపోయింది. అయితే క్రీజులో ఉన్న ప్రత్యర్థి బ్యాటర్లతో జడేజా మాత్రం నవ్వుల్లో మునిగిపోయాడు. బౌలింగ్ చేస్తూనే గ్యాప్‌లో వాళ్లతో నవ్వుతూ మాట్లాడుతూ కనిపించాడు. ఇది సారథి రోహిత్ కంటపడింది.

## డబ్ల్యూటీసీ ఫైనల్.. సౌతాఫ్రికాతో టీమిండియా ఫైట్.. అయితే చిన్న మెలిక

సుదీర్ఘ ఫార్మాట్‌లో ప్రపంచ కప్ లాంటి వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ వచ్చే ఏడాది జూన్ నెలలో జరగనుంది. ఇంగ్లండ్‌లోని ప్రఖ్యాత లార్డ్స్ స్టేడియం దీనికి వేదిక కానుంది. ఈ ఫైనల్ బెర్త్‌ను సౌతాఫ్రికా ఖాయం చేసుకుంది. పాకిస్థాన్ మీద తాజా విజయంతో ఆ టీమ్ ఫైనల్‌కు గ్రాండ్‌గా దూసుకెళ్లింది. దీంతో తుదిపోరులో ప్రొటీస్‌తో తలపడే జట్టు ఏదో తెలుసుకోవాలని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆస్ట్రేలియాతో పాటు టీమిండియా ఫైనల్ బెర్త్ కోసం పోటీపడుతున్నాయి. మన కంటే కంగారూ టీమ్ ఈ రేసులో కాస్త ముందంజలో ఉంది. కానీ రోహిత్ సేన కూడా పోరాడితే ఫైనల్ టికెట్ కన్ఫర్మ్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి. అసలు భారత్ ఛాన్సులు ఎంత? మన జట్టుకు ఉన్న అడ్డంకి ఏంటి? అనేది ఇప్పుడు చూద్దాం..

**సమీకరణాలు ఇలా..**

ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో ఆసీస్ (58.89) రెండో స్థానంలో ఉండగా.. భారత్ (55.88) థర్డ్ పొజిషన్‌లో ఉంది. ఈ రెండు జట్లలో ఒకటి పక్కాగా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు క్వాలిఫై అవుతుంది. ఒకవేళ టీమిండియా ఫైనల్ చేరాలంటే కంగారూలతో ఇప్పుడు జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 2-1తో కైవసం చేసుకోవాలి. అదే సమయంలో శ్రీలంకతో తదుపరి జరిగే రెండు టెస్టుల సిరీస్‌లో ఆసీస్ ఒక మ్యాచ్‌లో మాత్రమే నెగ్గాలి. ఒకవేళ ప్రస్తుత బీజీటీ సిరీస్ 2-2తో డ్రా అయినా రోహిత్ సేనకు చాన్స్ ఉంటుంది. అప్పుడు లంకతో సిరీస్‌లో కంగారూలు ఒక్క మ్యాచ్‌లోనూ గెలవకూడదు.

**లంక ఏం చేస్తుందో..?**

ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 1-1తో ముగిసినా టీమిండియాకు వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ చేరే చాన్స్ ఉంటుంది. అది జరగాలంటే కమిన్స్ సేనతో రెండు టెస్టుల సిరీస్‌ను శ్రీలంక 1-0 తేడాతో కైవసం చేసుకోవాలి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609